RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :228 గురువారం , డిసెంబర్ 11, 2025, పేజీలు -20 వెల :5/-

# ఉస్మానియా వర్సిటీకి మహార్దశ



- వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం
- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని
- ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది . ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే



-మిగతా2లో

# 'మీ డబ్బు.. మీ హక్కు'

## -అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి
## -ప్రధాని మోడీ మరోమారు పిలుపు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు ,మ్యూచువల్ ఫండ్ -మిగతా2లో

# గ్లోబల్ సమమిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

- పేరెన్నిక గన్న కంపెనీలతో పలు ఒప్పందాలు
- ముందస్తు కార్యక్రమాలతోనే రాహుల్, ఖర్గేలు రాలేదు
- త్వరలోనే పార్టీ పదవుల భర్తీని పూర్తి చేస్తాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభుత్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు ఫిక్స్ -మిగతా2లో

# గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

## రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్న హరీష్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు.-మిగతా2లో

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

## -గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం
## -సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం
## -స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు




గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం ప్రారంభించిన గూగుల్.. -మిగతా2లో

# ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

**కాలుష్య నివారణ లక్ష్యంగా కృషి**
**బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**




తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల2లో

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

- ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం
- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన

వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ-12లో

# ఫ్రస్టేషన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం



**అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..**
**మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్టేష్రన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల -మిగతా2లో

# సిఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

## రెండేళ్లలో రూ.1,685.79 కోట్ల సహాయం అందజేత

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎప్పుడూ లేని స్థాయిలో వైద్య సహాయం అందింది. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 డిసెంబర్ 6 వరకు మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ.1,685.79 కోట్ల సహాయం అందజేశారు. గతంలో 2014 నుంచి 2024 వరకు సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు -మిగతా2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసు నేటికి వాయిదా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సుప్రీంకోర్టులో గురువారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా, కేసు దర్యాప్తునకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది.తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనానికి ఒక -12లో

# ఇందిరమ్మ చీరల్లో కమీషన్ల కక్కుర్తి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీలో, మహిళా సంఘాల పేరుతో తీసుకున్న రూ.450 కోట్ల రుణంలో కమీషన్లకు కక్కుర్తి పడి అతి పెద్ద కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. బుధవారం -మిగతా12లో

# బీరంగూడలో దారుణం

## కూతురు ప్రేమపై విషం చిమ్మిన తల్లిదండ్రులు యువకుడిని పిలిపించి దారుణంగా హత్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా బీరంగూడలో దారుణం జరిగింది. కూతురును ప్రేమించాడని తెలిసి.. పెళ్లి గురించి మాట్లాడదామని అతడిని ఇంటికి పిలిపించి అమ్మాయి తల్లిదండ్రులు అతనిడిని దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇంజనీరింగ్ స్టూడెంట్ జ్యోతి శ్రావణ్ సాయిని హత్య చేసిన ఘటన అమీన్‌పూర్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో వెలుగులోకి వచ్చింది.జ్యోతి శ్రావణ్ సాయి(20), బీరంగూడ ఇసుకబావిచెందిన శ్రీజ (19) గత కొన్నేళ్లుగా ప్రేమలో -12లో

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

**-మొదటిపేజీ తరువాయి:** ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు. విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

# 'మీ డబ్బు.. మీ హక్కు'

**-మొదటిపేజీ తరువాయి:** మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్‌ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్÷-లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# గ్లోబల్ సమమిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

**-మొదటిపేజీ తరువాయి:** బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు.తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్‌ఎస్‌కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ ఛైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత - బీఆర్‌ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్‌ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ కూడా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవాహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు. నెహ్రూ వల్లే దేశం వెనకబడిందని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లాలంటే బయపడ్డారని ఎద్దేవా చేశారు. 1965లో ఇందిరాగాంధీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చారని... 60 సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ట్స్ కాలేజీకి వెళ్లడం చరిత్రగా నిలిచిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

**ఱ-మొదటిపేజీ తరువాయి:** నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు. స్టార్టప్‌లు యూనికార్న్ స్థాయికి ఎదిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు ఇద్దరు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో ఓ స్టార్టప్‌ను ప్రారంభించారని తెలిపారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని గుర్తుచేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని వివరించారు. జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్‌ను ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్టప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.'గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో చాలా స్టార్టప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్టప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్టప్స్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోలుస్తాం. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్టప్స్ కూడా అదే విధంగా ఉండాలి. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రొడక్ట్ బేస్డ్ స్టార్టప్స్, ఇన్నోవేటివ్ స్టార్టప్స్, ఐపీ ఇంటెన్సివ్ స్టార్టప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.'హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ హబ్‌గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం. కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్‌ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్‌ను వినియోగించుకోండి. తద్వారా స్టార్ట్‌ప్‌లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే ఎన్నో జీసీసీలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయని.. స్టార్టప్‌లు సైతం ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ముందుకువెళ్లాలని సూచించారు.

# ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో 810 ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో జంట నగరాల పరిధిలో 300కు పైగా బస్సులు తిరుగుతున్నాయి.జనవరి చివరి నాటికి మరో 175 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక 'పీఎం ఈ-డ్రైవ్' పథకం కింద అతి త్వరలో ఏకంగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ దశలవారీగా ఒకటి లేదా రెండు సంవత్సరాలలో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ రవాణా వ్యవస్థను ఈవీ బస్సుల ద్వారా ముందుకు తీసుకువెళ్లి, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలను విస్తరించడంలో భాగంగా త్వరలో 373 కొత్త ప్రాంతాలకు బస్ కనెక్టివిటీని అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్టేషన్ కింద వరంగల్, ఖమ్మం, నల్గొండ వంటి చుట్టుపక్కల జిల్లాల నుండి హైదరాబాద్‌కు ఈవీ బస్సులను ప్రారంభం చేసినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బస్సుల విస్తరణ జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆర్టీసీ వ్యవస్థ లాభాల బాట పట్టిందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ కార్మికులకు భరోసా ఇస్తూ, వారి సమస్యలన్నీ అతి త్వరలో పరిష్కారమవు తాయని హామీ ఇచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి రెండేళ్లు పూర్తి చేసుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, శ్రామిక్, ఇతర సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని.. వారందరికీ అభినందనలు చెప్పారు. ఇప్పటికీ 251 కోట్ల మంది మహిళలు.. రూ.8,500 కోట్ల విలువైన ప్రయాణాలు చేశారన్నారు. హాస్పిటల్స్, దేవాలయాలు, ఉద్యోగులు, బంధువుల ఇంటికి, స్కూళ్లకు రాకపోకలు సాగించారన్నారు. దేవాదాయ శాఖ ఆదాయం మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిందన్నారు. రెండేళ్లలో ప్రస్తుతమున్న 40శాతం బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని.. ఆర్టీసీలో కొత్త రక్తం వస్తుందన్నారు. కొత్తగా డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్స్ వస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానుల చేసిందన్నారు. ఢిల్లీ లో నివాస యోగ్యం లేకుండా కాలుష్యం ఉన్న పరిస్థితి ఉందని.. ఇక్కడ అలాంటి పరిస్థితి రాకుండా రవాణా శాఖ ఈవీ పాలసీ, స్క్రాప్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత దృష్టిలో పెట్టుకుందన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక అంశాలు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రయాణికులకు సౌకర్యంగా ఈవీ బస్సులు సమ్మక్క సారలమ్మ జాతర, శ్రీశైలం, యాదాద్రికి రాకపోకలు సాగిస్తాయన్నారు. ప్రత్యేక బస్సులు బస్సులు, నూతన బస్ డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్లను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. 1932లో ప్రారంభించిన ఆల్బియన్ బస్సు, మధ్యలో వచ్చిన ఎర్రబస్సు, ప్రస్తుతం నడుస్తున్న ఎలక్ట్రిక్ బస్సు అక్కడ ఎగ్జిబిషన్ పెట్టినట్లు చెప్పారు. ఎయిర్‌పోర్ట్‌లో ఇబ్బందులు వచ్చినా దగ్గరలో ఉన్న ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపినట్లు చెప్పారు. ప్రజారవాణాలో మరిన్ని నిర్ణయాలు తీసుకుంటామని.. ఈవీ బస్సుల ప్రారంభోత్సవంతో నగరంలో మరింత మెరుగ్గా బస్సులు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఈవీ పాలసీని తీసుకువచ్చామని.. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈవీ, సీఎన్‌జీ, ఎల్‌పీజీ ఆటోలకు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా నగర ప్రజలకు మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు.

## గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

**-మొదటిపేజీ తరువాయి:** పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు. 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ ÷-లబెయిర్, సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు. రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు, భూములు అమ్మకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్' అంటూ హరీష్ రావు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

## ప్రస్టేషన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

**-మొదటిపేజీ తరువాయి:** భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూళ్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరపున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు. ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

## సిఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

**-మొదటిపేజీ తరువాయి:** ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సగటున సంవత్సరానికి రూ.850 కోట్ల మేర నిధులు వెచ్చించడం గమనార్హం.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు రెండు విధాలుగా వైద్య సహాయం అందుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించే లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా 27,421 మంది లబ్దిదారులకు రూ.533.69 కోట్ల సహాయం అందింది. నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి, ప్రభుత్వ ఈఎన్‌టీ ఆసుపత్రి వంటి వైద్య కేంద్రాల్లో ఈ సహాయం నేరుగా చికిత్స ఖర్చులకు ఉపయోగపడింది. మరోవైపు ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు ఖర్చులు చెల్లించిన అనంతరం తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందజేశారు. ప్రజలు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన వైద్యం పొందేలా ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా నిమ్స్‌లో ఎక్కువగా లెటర్ ఆఫ్ క్రెడిట్ కేసులు మంజూరవడం ద్వారా పేదలకు అత్యాధునిక చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఈ మొత్తం పక్రియలో దళారీల పాత్ర లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో స్వీకరిస్తున్నారు. ఆధార్ ధృవీకరణ తర్వాత లబ్దిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో చెక్కులు జారీ చేస్తుండటంతో పారదర్శకత మరింత పెరిగింది. తెలంగాణ రాష్ట్ర నివాసితులు, సాధారణంగా సంవత్సరానికి రూ.1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్నవారు ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్హులు. ప్రజాప్రతినిధుల సిఫారసుతో అధికారిక అఓఫీఈ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సహాయ నిధి, అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు పెద్ద భరోసాగా మారింది. గతంతో పోలిస్తే నాలుగింతల స్థాయిలో నిధులు వెచ్చించడం ద్వారా ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం కోసం ఎంత కీలకమో ఈ గణాంకాలే స్పష్టంగా చూపిస్తున్నాయి.

# శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో 3వ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు

**-ఘనంగా ఏర్పాట్లు సిద్ధం చేసిన ఆలయ కమిటీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక







ఉప్పల్ బాగయత్తు హెచ్ఎండిఏ లేఔట్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ ఆలయంలో తృతీయ వార్షికబ్రహ్మోత్సవాలను స్వస్తిశ్రీ విశ్వవసునామ సంవత్సర మార్గశిర బహుళ సప్తమి గురువారము డిసెంబర్ 11 న బహుళ అష్టమి శుక్రవారం 12 న తృతీయ సంవత్సర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. డిసెంబర్ 11న ఉదయం 5:35 ని,లకు సుప్రభాత సేవ అభిషేకముఉ, 8-15 నిమిషాలకు గోపూజ యాగశాల ప్రవేశము దీపారాధన శ్రీ లక్ష్మీ గణపతి నవగ్రహ వాస్తు క్షేత్రపాలక యోగిని అష్టకాలభైరవ మండప ఆరాధన సాయంత్రం 5-00 నుండి అష్ట భైరవ హెూమం హారతి తీర్థ ప్రసాద వితరణ డిసెంబర్ 12వ తేదీన ఉదయం 5:35కు సుప్రభాత సేవ అభిషేకము 8 15 లకు కాలభైరవహావనము బలి ప్రధానము పూర్ణాహుతి ప్రధాన కలశ సంప్రోక్షణ ఉదయం 11-15 నిమిషములకు శివపార్వతి కళ్యాణము బ్రాహ్మణ ఆశీర్వచనము అన్న ప్రసాద వితరణ సాయంత్రం 5-00 గం,లకు గణపతి ఆరాధన స్వామివారి పల్లకి సేవ జ్వాలాతోరణం హారతి ఆశీర్వచనం అత్యంత వైభవంగా నిర్వహించబడునని ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ అత్యధిక సంఖ్యలో భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి దర్శనం చేసుకుని కాలభైరవ ఆశీస్సులు పొ%శీ%దాలని అన్నారు ఈ సమావేశంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# హెచ్ బి కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో 1,38,6000/- లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం







**- ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యేఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో 1,38,6000/- లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని డివిజన్ అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీఈ రూప వర్క్ ఇన్స్పెక్టర్ చారి నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే ఉల్లెం బాలరాజు మల్లారెడ్డి ఇక్బాల్ అరిఫుద్దీన్, వీరభద్రరావు మల్లేష్ గౌడ్ బోదాసు రవి వెంకట్ మురళి నరసింహ గౌడ్ కృష్ణ చంద్రశేఖర్ రామకృష్ణ చక్రవర్తి దాసు కిరణ్ శేఖర్ గౌడ్ శివ దండెం నరేందర్ నిసార్ అహ్మద్ గోరి కాలనీవాసులు పాల్గొన్నారు

**పనుల వివరాలు:-**

1.లక్ష్మీనగర్ కాలనీ ట్రాన్స్ఫార్మర్ దగ్గర 6 లక్షలు
2.ఇంద్రనగర్ ఫేజ్-1 రోడ్ నెం 2 6లక్షల 20 వేలు
3.క్రైస్ట్ గాస్పల్ చర్చ్ రాజీవ్ నగర్ 10 లక్షలు
4.నవోదయ నగర్ మసీదు ఎదురు గల్లీ 6 లక్షలు
5.మంగాపురం NCL అపార్ట్మెంట్ 10 లక్షలు
6.మంగాపురం జగదీష్ అన్న గల్లీ 11 లక్షల 50 వేలు
7.అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ ఎదురు గల్లీ 17 లక్షలు
8.వసంత రెడ్డి స్వీట్ హౌస్ గల్లీ 10 లక్షలు
9.వెంకటేశ్వరనగర్ రేషన్ షాప్ గల్లీ 9 లక్షలు
10.తిరుమలనగర్ ఎక్స్టెన్షన్ హనుమాన్ దేవాలయం ఎదురు గల్లీ 6 లక్షల 20 వేలు
11.తిరుమలనగర్ రేషన్ షాప్ గల్లీ 16 లక్షల 50 వేలు
12.కృష్ణా నగర్ రోడ్ నెంబర్ 3 వీరబ్రహ్మం గారి ఆలయం గల్లీ 14 లక్షలు
13.NTR నగర్ పెట్రోల్ పంపు గల్లీ 10 లక్షలు
14.నరసింహనగర్ ఎనుముల మహేష్ గల్లీ 6 లక్షల 20 వేలు గా తెలిపారు

# నగదు చెల్లించినా బంగారం ఇవ్వని ముత్తూట్ ఫైనాన్స్

**-సంస్థ నిర్వాహకులతో బాధితుడి వాగ్వాదం**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక






సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్‌లోని ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయంలో నగదు చెల్లించినా, తాకట్టు పెట్టిన బంగారం ఇవ్వకపోవడంతో ఒక వ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన చోటుచేసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ముత్తంగి గ్రామానికి చెందిన సాయి జీవన్ కుమార్ ఔట్సోర్సింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇస్నాపూర్ కూడలికి సమీపంలో ఉన్న ముత్తూట్ ఫైనాన్స్‌లో బంగారం పై రుణం తీసుకున్న ఆయన, బంగారం తిరిగి పొందేందుకు సంస్థ నిర్వహకుడు సూచించిన ఖాతాకు ఆర్టీజీఎస్ ద్వారా రూ. 9.51 లక్షలు చెల్లించాడు. అయితే రెండు రోజులు గడిచినా తాకట్టు బంగారం ఇవ్వకపోవడంతో సంస్థ నిర్వాహకులను ప్రశ్నించాడు. చెల్లించిన నగదు రశీదులు చూపించినా, తమ ఖాతాకు డబ్బు జమ కాలేదని నిర్వాహకులు తెలిపారు. "మీరు చెప్పిన ఖాతాకే జమ చేశాను... డబ్బు రాకపోతే నా నగదు వెంటనే తిరిగి ఇవ్వండి" అని సాయి జీవన్ కుమార్ డిమాండ్ చేశాడు. కొన్ని గంటల్లోనే నగదు తిరిగి వస్తుందని సంస్థ సిబ్బంది హామీ ఇచ్చినా, 30 గంటలు గడిచినా స్పందన లేకపోవడంతో బాధితుడు తన బంధువులతో కలిసి కార్యాలయానికి వెళ్లి నిర్వాహకులతో వాగ్వాదానికి దిగాడు. చివరకు సంస్థ నిర్వాహకులు ఈ విషయాన్ని ప్రధాన కార్యాలయానికి తెలియజేశామని, త్వరలోనే డబ్బు బాధితుడి ఖాతాలో జమ అవుతుందని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# బె ల్లాల గ్రామం నుండి బీటెక్ చదువుకున్న ఒక యువ విద్యార్థి సర్పంచిగా పోటీలో ఉన్నారు

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. డిసెంబర్ 10.

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బె ల్లాల్ గ్రామపంచాయతీ నుండి బీటెక్ చదువుకున్న విద్యార్థి తమ గ్రామం బాగు కోసం సర్పంచిగా బ రిలో ఉన్నారు తనకు ప్రభుత్వం ఎన్నికల అధికారి ఏదైతే కత్తెర గుర్తు కేటాయించిందో ఆ పాంప్లెంటు చూపిస్తూ ఓట్లను అడుగుతున్నాడు తమ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ఉద్దేశంతో యువకుడు సర్పంచిగా పోటీ చేస్తున్నారు తాను గెలిచిన అనంతరం గ్రాములు సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యలు మరియు హనుమాన్ మందిరమును డెవలప్మెంట్ చేస్తాను గతంలో శివాలయం అభివృద్ధి చేసిన ఇందిరమ్మ కాలనీ 500 ఇల్లు ఉన్నాయి పాతవి ప్రస్తుతం నివాసం ఉంటున్నవారు150. మంది తన గ్రామంలో లైటింగ్ వేయిస్తాను తన గ్రామ అభివృద్ధి కోసం మీరు కృషి చేస్తాను ప్రజలకు ఏ ప్పుడు అండదండగా ఉంటాను ప్రజల మనిషిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను ప్రజలు దయచేసి నాకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరికి రెండు చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను మన గ్రామాన్ని మనం అభివృద్ధి చేసుకుందాము



# హులగేరా గ్రామంలో జోరుగా కారు ప్రచారం

తెలంగాణ దిన పత్రిక రైకోడ్ మండల్ :- డిసెంబర్ 10 :-



రైకోడ్ మండలంలోని హులగేర గ్రామంలొ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మలికేరి బాబుల్ గెలుపు కోసం టిఆర్ఎస్ కార్యకర్తలు జోరుగా ప్రచారం చేయడం జరుగుతుంది. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ప్రచారం సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దశరథ్, మర్పల్లి అంజప్ప, మలికేరి యాదవ్, పెద్ద దొడ్డి ఇర్ఫాన్, బరండిబి దత్తు పటేల్ పాల్గొనడం జరిగింది.

# కిర్బీ కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్





పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక

రోడ్డు ప్రమాదంలో గాయపడిన కిర్బీ పరిశ్రమ కార్మికులను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పారామర్శించారు. గురువారం ఉదయం మొదటి షిఫ్ట్ కి బయలుదేరి వెళ్తున్న కిర్బీ పరిశ్రమ కార్మికుల బస్సుకు పాశమైలారం సమీపంలోని బిపిఎల్ చౌరస్తా సమీపంలో ప్రమాదానికి గురైంది.. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కార్మికులు చికిత్స పొందుతున్న పటాన్చెరులోని అమేధ ఆసుపత్రికి వెళ్లి కార్మికులను పరామర్శించారు. వైద్యులతో చర్చించి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గాయపడిన కార్మికులందరూ క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ తో పాటు ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు అంతి రెడ్డి, శివ రెడ్డి, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలోని ఓట్ల 'స్కామ్': ప్రజాస్వామ్యం మాఫియా చేతుల్లోకి!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 10 :



ఇది కేవలం గ్రామ పంచాయతీ ఎన్నికల వార్త కాదు. జన్నారం మండలంలో వ్యవస్థ ఎంతగా కుళ్లిపోయిందో చెప్పే చీకటి పత్రం. డిసెంబర్ 11న జరగబోయే సర్పంచ్ ఎన్నికకు ముందు, ఇక్కడ దొంగ ఓట్ల మాఫియా బహిరంగంగా నృత్యం చేస్తోంది. చనిపోయినవారి ఆత్మలు, ఊరు వదిలి వెళ్లినవారి దేహాలు లేని పేర్లతో ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్న ఈ దొంగ ఓట్లు, ఎన్నికల పవిత్రతను భ్రష్టు పట్టిస్తున్నాయి.

**'బీఎల్ఓ' పత్రమా? 'బీఎల్ఓ' సాక్ష్యాధారమా?**

ఓటర్ల జాబితాను సరిదిద్దాల్సిన బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) వ్యవస్థ, ఈ కుంభకోణానికి పరోక్షంగా సహకరిస్తున్న వ్యవస్థగా మారిందన్నది మండల ప్రజల ప్రధాన ఆరోపణ. ఏళ్ల తరబడి లేనివారి, మరణించినవారి పేర్లను తొలగించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. "మేము పదేపదే అధికారులకు విన్నవించాం. అయినా ఎందుకు తొలగించలేదు? రాజకీయ ఒత్తిడి లేకపోతే, లంచాలు అందకపోతే ఇంతటి కళ్లుండి చూడలేని గుడ్డితనం ఎలా సాధ్యమవుతుంది? ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న ఈ అధికారులను తక్షణమే అరెస్టు చేయాలి," అని స్థానిక ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**పాత చిరునామా, కొత్త పౌరసత్వం: దొంగ రికార్డుల దందా!**

ఇక్కడ అత్యంత ప్రమాదకరమైన విషయం ఏమిటంటే, కొందరు వ్యక్తులు తమ ఇళ్లు, పొలాలు అమ్ముకొని శాశ్వతంగా వలస వెళ్లిన తర్వాత కూడా, వారి ఓట్లు ఇక్కడి పాత అడ్రస్‌లలో అలాగే ఉంచబడ్డాయి. అంతేకాదు, వారు కొత్తగా స్థిరపడిన ప్రాంతంలో కూడా ఓటు నమోదు చేసుకున్నారు. ఇలా 'రెండు రాజ్యాలలో పౌరసత్వం' అనుభవిస్తున్న ఈ దొంగ ఓటర్లు, ప్రజాస్వామ్యానికి పట్టిన శనిలా మారారు. మరీ దారుణంగా, తమ ఓటు రద్దు అయినవారిని సైతం, మరో కొత్త నకిలీ చిరునామాతో మళ్లీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అధికారులు డబ్బులకు అమ్ముడుపోయి అనుమతినిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం ఎన్నికల ఉల్లంఘన కాదు, అధికార దుర్వినియోగం కింద క్రిమినల్ కేసులకు అర్హమైన అంశం.

**రేపటి ఎన్నికకు అంతిమ హెచ్చరిక**

రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఈ దొంగ ఓట్ల కారణంగా తారుమారైతే, మండలంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఓటు హక్కు పవిత్రతను కాపాడటానికి జన్నారం ప్రజలు చేస్తున్న ఈ అంతిమ పోరాటానికి ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

**ప్రజలు కోరుతున్న కఠిన చర్యలు:**

క్రిమినల్ కేసులు: దొంగ ఓట్ల నమోదుకు, కొనసాగింపునకు బాధ్యులైన అధికారులపై విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణల కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

**పత్రాల పటిష్ఠీకరణ:**

ఓటు వేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరూ ఆధార్, నివాస ధృవీకరణకు సంబంధించిన కనీసం మూడు పత్రాలను కచ్చితంగా చూపాలి.

**తక్షణ జాబితా శుద్ధి:**

చనిపోయిన, స్థానికంగా నివాసం లేనివారి ఓట్లను ఎన్నికల రోజు ఉదయమే గుర్తించి, వాటిని ఓటు వేసేందుకు అనర్హులుగా ప్రకటించాలి. జన్నారం మండలంలో ప్రజాస్వామ్య విలువలు బతికి ఉన్నాయో లేదో తేల్చేది రేపటి ఎన్నికల నిర్వహణే. అధికారులు తమ నిర్లక్ష్యం అనే కళ్లకు గంతలు విప్పి, నిబంధనల ప్రకారం పనిచేయాలని యావత్ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అమ్ దాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పో రెడ్డి గంగాధర్ పోటీలో ఉన్నారు




తెలంగాణ పత్రిక బోధన్. మండలం. డిసెంబర్. 10.

నిజామాబాద్.జిల్లా బోధన్ మండలంలోని అందాపూర్ గ్రామం నుండి పోరెడ్డి గంగాధర్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. గంగాధర్ గతంలో సొసైటీ చైర్మన్గా పనిచేసే గ్రామంలో ప్రజల కు అతి దగ్గరగా ఉంటూ గ్రామంలో ఎటువంటి సమస్య రాకుండా కుల మతాల కు అతీతంగా పనిచేస్తాను. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన అనుభవం ఉంది నన్ను గ్రామ ప్రజలు సర్పంచ్గా గెలిపిస్తే గ్రామంలో వాటర్ ప్రాబ్లం ఉంది ఆ యొక్క సమస్యలను పరిష్కరిస్తారు తరువాత మాణిక్ ప్రభు దేవాలయము కూడా తిరిగి కట్టిస్తాను. 2024. నుండి ఇప్పటివరకు ప్రజల సమస్యలపై పోరాడే మనిషిగా ఉన్నాను. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ద్వారా 24. ఇండ్లు ప్రజలకు ఇప్పించడం జరిగింది రేషన్ కార్డులు 240 ఇప్పించడం జరిగింది. గెలిచినా అనంతరం గ్రామంలో సిసి రోడ్లు వేయిస్తాను. బోయిా గల్లి లో విద్యుత్ స్తంభాలు వేయిస్తాను. నేను పుట్టి పెరిగిన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఏ ప్పుడు ముందుంటానని. శాంతిభద్రతలు కలుపుకొని పోవడంలో తాను ఎప్పుడూ ముందు ఉంటానని గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చినా తన గ్రామంలో పరిష్కరిస్తానని గంగాధర్ తమ గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది

## ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు మహేశ్వరం గ్రామాన్ని కుటుంబ దత్తత






నర్సంపేట డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ వైద్య కళాశాల- నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ఆధ్వర్యంలో బుధవారం రోజు మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు 2025-2026 బ్యాచ్ మహేశ్వరం గ్రామాన్ని "కుటుంబ దత్తత కార్యక్రమం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ దాస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఇదొక మంచి సువర్ణ అవకాశం గా వివరించడం జరిగింది ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితి వారి యొక్క పరిసరాలు ఇతర వివరాలను సేకరించి రాబోయే నాలుగున్నర సంవత్సరాలలో వారి యొక్క ఆరోగ్య స్థాయిని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని వివరించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని వారి వ్యక్తిగత వివరాలు వారి ఆరోగ్య పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకొని రాబోయే రోజుల్లో వారి యొక్క పరిసరాలు, ఆరోగ్య పరిస్థితి మెరుగుపరుచుకునేలా చేయడమే ఈ "కుటుంబ దత్తత కార్యక్రమం" యొక్క ముఖ్య ఉద్దేశం అని వివరించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ సుజాత అసోసియేట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఈ నాలుగున్నర సంవత్సరాలు వారితో ఒక కుటుంబ సభ్యులుగా మారి వారి యొక్క జీవన విధానాలు ఆరోగ్య ని మెరుగుపరుచుకునేలా సహకరించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. సుచరిత, మహేందర్ రెడ్డి, విజయకుమార్, పద్మజ, అశోక్,పంచాయతీ సెక్రెటరీ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.ద

## జోరు అందుకున్న తాడూరి సుస్మిత రెడ్డి ప్రచారం





కరీంనగర్ టౌన్, డిసెంబర్10(తెలంగాణ పత్రిక )

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లోని రంగపేట గ్రామం లో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. ఓటర్లను కలుస్తూ రంగపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తాని నన్ను ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు.గ్రామానికి బస్సు సౌకర్యం అందేలా,వార్డుల వారిగా సమస్యలను పరిష్కారిస్తూ కాలనీలను అభివృద్ధి చేస్తా అన్నారు.

# యంగ్‌స్టర్స్‌తో ముచ్చటించిన కలెక్టర్ రాజర్షి షా!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 10 :ఆదిలాబాద్/ఇంద్రవెల్లి:

ఉత్తమ పరిపాలన అందించినందుకు ఇటీవల అవార్డును అందుకున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు, ఇంద్రవెల్లిలోని వ్యాస స్కూల్ విద్యార్థుల నుంచి ప్రత్యేక అభినందనలు దక్కాయి. విజయాన్ని పురస్కరించుకుని విద్యార్థుల బృందం కలెక్టరేట్‌కు వచ్చి రాజర్షి షాను కలిసింది.

**శీతాకాలపు పోరాటం... సక్సెస్ సీక్రెట్స్**

విద్యార్థులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం, కలెక్టర్ వారితో గంటకు పైగా సరదాగా గడిపారు. ఈ భేటీ ఒక అధికారిక సమావేశంలా కాకుండా, ఆత్మీయ సంభాషణలా సాగింది.

**సంభాషణలో ప్రధాన అంశాలు:**

చదువులు: విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి, పరీక్షల్లో విజయాలు సాధించడానికి ఎలాంటి స్టడీ ప్లాన్స్ ఫాలో అవ్వాలో కలెక్టర్ వివరించారు.

ఆరోగ్యం: చలికాలం దృష్ట్యా పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్తలు, అలాగే రోగనిరోధక శక్తిని పెంచే మార్గాలను ప్రస్తావించారు. ప్రతి విద్యార్థి తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. చిన్నారి సందేహాలు: కలెక్టర్‌తో మాట్లాడేందుకు అవకాశం దొరకడంతో, విద్యార్థులు తమ సందేహాలను, ఆలోచనలను పంచుకున్నారు. వ్యాస గ్రూప్ స్కూల్స్ చైర్మన్ వినోద్ నాయక్, టీచర్లు జాహ్నవి, తిరుమల, సిబ్బంది మహేష్, రామేశ్వర్, జైపాల్ ఈ కార్యక్రమాన్ని



సమన్వయం చేశారు. కలెక్టర్ అందించిన ప్రేరణతో ఈ విద్యార్థుల బృందం మరింత ఉత్సాహంగా వెనుతిరిగింది.

కలెక్టర్ సందేశం: "చదువుతో పాటు ఆరోగ్యానికి, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వండి. మీరు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరి దేశానికి సేవ చేయాలి."

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవహక్కుల దినోత్సవ అవగాహన సదస్సు

శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 10.

బిహెచ్ఈఎల్ టౌన్ షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలనందు విద్యార్థిని, విద్యార్థులకు మానవహక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ G రవీందర్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, గచ్చిబౌలి రాజనీతిశాస్త్ర విభాగపు అధిపతియైన ఆచార్య నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కులు అనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి డిసెంబరు 10వ తేదీన ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం ' మానవహక్కులు - మన దైనందిన అవసరాలు అనే నినాదంతో నిర్వహిస్తుంది అని అన్నారు.

**హక్కులనేవి రెండు విధాలుగా ఉంటాయి.**

1. జన్మతః లభించేది: జీవించే హక్కు
2. రాజ్యాంగ పరంగా లభించే హక్కులు.

భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయి. కానీ అనేక సందర్భాలలో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు. సాటి మనిషిని కనీసం మనిషిగా కూడా చూడటం లేదు. కొన్ని సందర్భాలలో సమాజం కూడా ఈ హక్కులను హరించి వేస్తుంది. పరువుహత్య, జాతి వివక్ష హత్య, అత్యాచార ఘటనల వంటివి మనం నిత్యం చూస్తూనే ఉన్నాము. కొంతమందిలో ఇంకా జాతి, భాష, ప్రాంత, లింగ, కుల.మత విభేదాల జాఢ్యం వీడలేదు. వీటివలననే మానవ విలువలు నానాటికి అడుగంటి పోతున్నాయి. ఈమధ్య కాలంలో బీద, ధనికులనే ఆర్థిక అసమానతల వలన క్రిందిస్థాయి వారిని కించపరచడం జరుగుతున్నది. హక్కులు లేని జీవితం వ్యర్థము. మానవుడు స్వతంత్రంగా జీవించి తన మనుగడను సాగించడానికి ఈ హక్కులు ఉతమిస్తాయి. హక్కులు






లేని మనిషి బనిసతో సమానము అని అన్నారు.

**మానవహక్కుల ప్రధాన లక్ష్యాలు:**

1. జాతి, వర్ణ, లింగ, కుల-మత, రాజకీయ మరియు ఇతర కారణాలతో వివక్షకు లోను కాకుండా జీవనం గడపాలి
2. చిత్రహింసలు, క్రూరత్వం నుండి బయటపడటం
3. వెట్టిచాకిరీ, బానిసత్వం వంటి దురాచారాలనుండ రక్షణ పొందడం.
4. నిర్బంధం లేని జీవన విధానం కలిగి ఉండాలి.
5. స్వేచ్ఛగా స్వదేశం, విదేశాలలో పర్యటించే హక్కు ఉండాలి.
6. బలవంతపు పనుల నుండి విముక్తి లభించాలి.
7. సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు ఉండాలి.
8. విద్యా హక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ ఉండాలి.
9. భావ ప్రకటన స్వాతంత్ర్యపు హక్కు ఉండాలి.
10. ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు ఉండాలి.

1993లో మానవహక్కుల అభివృద్ధి, పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ఒక హై కమీషన్ ను నియమించింది. భారత ప్రభుత్వంకూడా అక్టోబరు 12వ తేదీన హక్కుల పరిరక్షణకై మానవహక్కుల కమీషన్ ను ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ చట్ట బద్దమైన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. ఈ కమీషన్ రాజ్యాంగ బద్దంగా, చట్ట బద్దంగా ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణకై బాధ్యతను చేపడుతుంది. ఈ కమీషన్ లో ఒక చైర్మన్, నలుగురు సభ్యులు ఉంటారు. చైర్మన్ గా సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి యై ఉండాలి. ఒక సభ్యునిగా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న లేదా పదవీ విరమణ చేసిన వారై ఉండాలి. మరొక సభ్యుడు ఏదైనా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్న లేదా పదవీవిరమణ చేసిన వారై ఉండాలి. మిగిలిన యిద్దరు సభ్యులు మానవ హక్కుల రంగంలో పరిజ్ఞానం ఉన్నవారై ఉండాలి. పై సభ్యులతో పాటు మరో నలుగురు పదవి రీత్యా సభ్యులుగా ఉంటారు. జాతీయ మానవహక్కుల కమీషన్ చైర్మన్ మరియు సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు. వీరి నియామకంలో ప్రధానమంత్రి అధ్యక్షతన రాజ్యసభ డిప్యూటీ చైర్మన్, లోక్ సభ స్పీకర్, రాజ్యసభ, లోక్ సభలలోని ప్రతిపక్ష నాయకులు, కేంద్ర హోంశాఖ మంత్రితో కూడిన కమిటీ సలహా యిస్తుంది. వీరి పదవీకాలం 5 సంవత్సరాలు లేదా 70 సంవత్సరములు వయసు వచ్చే వరకు ఏది ముందయితే అది వర్తిస్తుంది. అవసరమైన సందర్భంలో వీరిని తొలగించే అధికారము రాష్ట్రపతికి ఉంటుంది. ఇదే విధంగా రాష్ట్రాలలో కూడా కమీషన్ ఏర్పడుతుంది. వీరిని రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు. జాతీయ మానవహక్కుల కమీషన్ యొక్క నియమాలన్నీ వీరికి కూడా వర్తిస్తాయి.

**మానవహక్కుల కమీషన్ విధులు:**

1. మానవహక్కులను పరిరక్షించడం.
2. కారాగారంలో ఉన్న ఖైదీలకు కనీస సౌకర్యాలు కల్పించే విషయాలపై మార్గదర్శకాలు ఇవ్వడం.
3. మానవహక్కుల రంగంలో పరిశోధనలు చేపట్టడం లాంటివి అని అన్నారు.

మానవహక్కుల పరిరక్షణకు సంబంధిత కమీషన్ బాధ్యత వహిస్తుంది. ప్రతి ఒక్కరూ మానవహక్కులపై అవగాహన కలిగి ఉండాలి. మానవహక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు కూడా చిత్తశుద్ధితో కృషి చేయాలి. పౌర సమాజం కూడా చురుకైన పాత్రను పోషించాలి అని తెలిపారు. మానవహక్కుల ఉద్యమంలో అనేక ప్రభుత్వేతర సంస్థలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటిలో ఒకటి అమ్నెస్టీ ఇంటర్నేషనల్. రెండు హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రముఖమైనవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సోమరాజు ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి, అధ్యాపకులు మహమ్మద్ యూనస్, సయ్యద్ మక్సూద్, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, జనార్దన్, పాలం శ్రీను, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం .... జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

-మొదటి విడత పోలింగ్,కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై వీ.సీ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

సంగారెడ్డి, డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, వ్యయ పరిశీలకులు రాకేష్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, నోడల్ అధికారులు జిల్లా నుండి పాల్గొన్నారు. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత 11న జరగనున్న ఎన్నికల పోలింగ్, కౌంటింగ్



ప్రక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా ముందస్తు ప్రణాళికతో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి విడతగా ఈ నెల 11న పోలింగ్ నిర్వహించనున్న మండలాల్లో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ తెలియజేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. తొలి విడతలో జిల్లాలోని గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట, సంగారెడ్డి మండలాలలో ఈ నెల 11న పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలుగా ఎంపిక చేసిన మండల పరిషత్ కార్యాలయాలు పోలింగ్ మెటీరియల్ పంపిణీ పూర్తయ్యిందని, పోలింగ్ సిబ్బంది బుధవారం ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ సామాగ్రి తీసుకుని నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు బందోబస్తు మధ్య చేరుకునేలా



కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణ విధులపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పూర్తి అవగాహన కల్పించామని, మూడు విడతల ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించేలా కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి పారదర్శకంగా, సాఫీగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులను నియమించామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని, వెబ్ క్యాస్టింగ్ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, అన్ని విధాల పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని కమిషనర్ కు తెలిపారు.

# మోసగాళ్ల అబద్ధపు ప్రచార న్ని నమ్మద్దు

-ఎన్నికల సమయంలో భయపెట్టడం అబద్ధం ప్రచారం నేరం....
-కొన్ని ప్రాంతాలలో కొందరు వ్యక్తులు స్థానిక ఎన్నికల్లో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.....
-అటువంటి వాళ్ళ మాటలని తిప్పి కొట్టండి....
-భయపెట్టే వాళ్లను కాదు పనులు చేసే వ్యక్తులను సర్పంచ్ గా ఎన్నుకోండి...
-అబద్దాలను కాదు ప్రజాస్వామ్య విలువలను కాపాడండి....
-ఎవరన్నా భయభ్రాంతులకు గురి చేస్తే నాకు ఫోన్ చేయండి 9502691498 నేషనల్ హ్యూమన్ రైట్ కమిటీ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేవంత్ రాథోడ్ ఆర్ సి సి ఫౌండర్.....

వరంగల్ జిల్లా డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక

ప్రజాస్వామ్యాన్ని భయపెట్టి కించపర్చడం ఎవరూ చేయలేరు. ఓటు హక్కు ప్రజలదే ఆదేశించే అధికార పార్టీది కాదు. మన గ్రామాల్లో కొన్ని ప్రాంతాల్లో ఇటీవలి రోజుల్లో ఒక అబద్ధపు ప్రచారం నడుస్తోంది."అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఓటు వేయండి. లేకపోతే మీ గ్రామానికి నిధులు రావు, పనులు ఆగిపోతాయి". అని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతోంది.ఇది సరైంది కాదు, చట్టరీత్యా కఠినంగా నేరం. గ్రామాభివృద్ధి నిధులు ప్రజల హక్కు – పార్టీ స్వంతం కాదు. ప్రజలు ఎవరిని ఎన్నుకున్నా, ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సిందే. ఓటు హక్కును భయంతో దొంగిలించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడం. ఎన్నికల సమయంలో ఎవ్వరైనా... భయపెట్టినా అబద్ధపు ప్రచారం చేసినా ఏ పార్టీకి బలవంతపు ఓటు కోరినా అది నేరం. అట్టి చర్యలపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉంది. నాకు ఫోన్ చేయండి నేను ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తా, ఫోన్ నెంబర్ 9502691498 రేవంత్ రాథోడ్, నేషనల్ హ్యూమన్ రైట్ కమిటీ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఆర్ సి సి పౌండర్...



ప్రజాస్వామ్యం అంటే ప్రజల స్వేచ్ఛ. భయంతో కాదు, నిజం తెలుసుకుని నిర్భయంగా తీసుకునే శక్తి. ప్రతి ఓటరు తన మనస్సాక్షి ప్రకారం, తన గ్రామ అభివృద్ధి కోసం ఎవరు నిజంగా పనిచేస్తారో ఆ వ్యక్తిని ఎన్నుకునే హక్కు కలిగి ఉన్నాడు. భయపెట్టే వాళ్లను కాదు ... పనులు చేసే నాయకులను ఎన్నుకోండి. అవమానపరచే అబద్ధాలను కాదు... ప్రజాస్వామ్య విలువలను కాపాడండి.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో గీతం సత్తా

-విజేతల బృందానికి 1.5 లక్షల నగదు పురస్కారం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక

జాతీయ స్థాయి పోటీల్లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. అహ్మదాబాద్ (గుజరాత్) నోడల్ సెంటర్‌లో జరిగిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (SIH)--2025లో గీతం హైదరాబాదు క్యాంపస్ బృందం విజేతగా నిలిచి 1.5 లక్షల నగదు పురస్కారం అందుకుంది. బీటెక్ CSE & AIML రెండో సంవత్సరం విద్యార్థులు కె. కృష?ప్రియ, అబ్దుల్ బాసిత్ హసన్ షేక్, కె. అమోఘ్, కర్మన్ ఘూట్ యశ్వంత్, యుక్త చావలి, శరణ్య మదీనాలతో కూడిన జట్టు ప్రభుత్వ ఈ-కన్సల్టేషన్ మాడ్యూల్ ద్వారా అందే పౌరుల వ్యాఖ్యలపై సెంటిమెంట్ అనాలిసిస్ చేయగల ఏఐ ఆధారిత వేదికను అభివృద్ధి చేసింది. ఈ వేదిక ద్వారా ముసాయిదా చట్టాలు, నిబంధనలపై పౌరుల అభిప్రాయాన్ని పెద్దఎత్తున విశ్లేషించవచ్చు సెంటిమెంట్, పాలసీ వైఖరి వర్గీకరణ సారాంశాల రూపకల్పన సాక్ష్యాధారిత నిర?యాలను సులభతరం చేయడం వంటి పనులు విధాన రూపకర్తలకు సులభమవుతాయని జ్యూరీ ప్రశంసించింది. జట్టుకు మార్గదర్శిగా వ్యవహరించిన డాక్టర్ చంద్రశేఖర్ ఉద్దగిరి, విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ "ఇంత అదుతమైన బృందాన్ని మార్గనిర్దేశం చేయడం గర్వకారణం. వారి ఆవిష్కరణాత్మక పరిష్కారం, దాని ప్రభావం జ్యూరీని ఆకట్టుకుంది. విద్యార్థులకృషి,అంకితభావంఈవిజయానికి కారణం" అని తెలిపారు. వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (VDC)అందించినసహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంలో VDC కీలక పాత్ర పోషించినట్లు విశ్వవిద్యాలయం పేర్కొంది. జాతీయ స్థాయిలో బృందం పాల్గొనే విధంగా మద్దతు అందించడంతో పాటు, నిరంతర




ప్రోత్సాహం అందిస్తున్న CSE & AIML విభాగాధిపతులు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, VDC డిప్యూటీ డైరెక్టర్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్--డీన్, హైదరాబాద్ అదనపు ఉప కులపతిలకుVDCకృతజ్ఞతలు తెలిపింది. ఆవిష్కరణ, అనుభవ పూర్వక అభ్యాసానికి విశ్వవిద్యాలయం అందిస్తున్న మద్దతు ఈ జాతీయ విజయానికి దోహదపడిందని పేర్కొంది.

# శబరిమలకు అయ్యప్ప స్వాముల ఇరుముడి యాత్ర

-ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ నాయకులు శంబీపూర్ కృష?...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10:

కుత్బుల్లాపూర్నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధి మల్లంపేట్‌హనుమాన్ఆలయంనుండి శబరిమలకు బయలుదేరినఅయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాకుత్బుల్లాపూర్నియోజకవర్గబీఆర్ఎస్నాయకులు శంభీపూర్ కృష? పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూఅయ్యప్పస్వామిదీక్షలుపవిత్రమైనవి, భక్తి మార్గంలో నడిపించే సద్గుణాల కలయిక అని



పేర్కొన్నారు. ఇరుముడి సమర్పిస్తూ శబరిమలకు వెళ్లే



ప్రతి భక్తుడు క్షేమంగా యాత్ర పూర్తి చేసుకొని స్వగృహాలకుచేరాలని ప్రార్థించారు. సామూహికంగా జరిగే ఇలాంటిఆధ్యాత్మిక కార్యక్రమాలు సానుకూలత, శ్రద్ధ, ఐక్యతకుప్రతీకలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగాపండ్ల పంపిణీ

ఇల్లంతకుంట డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక



జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ చైర్మన్ మొహమ్మద్ అసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.మండలంలోని ప్రభుత్వ వైద్యాశాల, అంగన్వాడి కేంద్రం, బస్ స్టాండ్ ఆవరణలో రోగులకు, చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మండల అధ్యక్షులు కాసుపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్ల దేవేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పినికాశి మనోహర్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ బ్రహ్మచారి, జాయింట్ సెక్రటరీ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యం - రాణా ప్రతాప్ రెడ్డి

నల్లబెల్లి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక





నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండలం, ఆసరవెల్లి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపర్చిన ఆసరవెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోతు వీరన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రచారంలో భాగంగా రాణా ప్రతాప్ రెడ్డి భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటికి వెళ్ళి ప్రజలతో ముచ్చటించి గ్రామ పంచాయతీ లో ఉన్న సమస్యలను తెలుసుకొని, బీజేపీ బలపర్చిన అభ్యర్థిని గెలిపిస్తే సమస్యలను పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. ఆసరవెల్లి గ్రామ పంచాయతీ భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థిగా చదువుకున్న యువకునికి అవకాశం కల్పించామని కావున యువత ఆలోచించి ఓటు వేయాలని తెలియచేశారు. మీరు ఆలోచించి గ్రామ అభివృద్ధి కోసం ఆసరవెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోతు వీరన్న గారి కత్తెర గుర్తు మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియచేసారు.

# " జీడిమెట్లలో డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే పర్యటన"

- డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించి సమస్యను పరిష్కరించాలి
- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10:

జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్, జీడిమెట్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో నెలకొన్న మురుగునీరు లీకేజీ సమస్యను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ బుధవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, ప్రస్తుత సమస్యను పరిష్కరించేందుకు వెంటనే భూగర్భ డ్రైనేజీ లైన్ల సామర్థ్యాన్ని పెంచి కొత్త లైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కాలే నాగేష్, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, తోకల నాగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే గణేష్,



శ్రీకాంత్, బాల మల్లేష్, విజయ్ హరీష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకున్న పున్నం చందర్





సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నం చందర్ గత 15 ఏళ్లుగా సైకాలజిస్ట్ గా ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న సందర్భంలో బుధవారం హైదరాబాదులో బెస్ట్ సోషల్ సర్వీస్ అండ్ సైకాలజిస్ట్ అవార్డును అందుకున్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ లో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డుల ప్రధానోత్సవం లో పున్నం చందర్ ఈ అవార్డును అందుకున్నారు. హెల్పింగ్ హార్ట్స్ వెలేరే సొసైటీ అనే స్వఛరేద సంస్థ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న అల్వాల ఈశ్వర్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాజన్న సిరిసిల్ల జిల్లా వైస్ చైర్మన్, మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో సేవలు అందిస్తున్న గడ్డం దినకర్ కు ఉత్తమ సామాజిక సేవ అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు కొప్పుల విజయ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ హనుమా గౌడ్ లు హాజరై మాట్లాడారు. మానవ హక్కుల రక్షణ కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపు ఇచ్చారు. రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కన్వీనర్ గాజుల వేణు కుమార్, రాష్ట్ర ఉమెన్ వింగ్ డైరెక్టర్ గజ్జల కరుణ లు అవార్డులు అందుకున్న వారిని అభినందించారు.

# జిల్లా ఆస్పత్రి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తాం

-హాస్పిటల్ సూపరింటెంట్ కు సమ్మె నోటీస్

నర్సంపేట డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక



జిల్లా ఆస్పత్రి మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తామని బుధవారం రోజు తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు యూనియన్ బి ఆర్ టి యు అనుబంధ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ కిషన్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు యువరాజు మాట్లాడుతూ ఆరు నెలల నుండి కార్మికులకు వేతనాలు లేకుండా ఉంటే వారి కుటుంబాల జీవనం ఎలా కొనసాగుతాయని ప్రభుత్వం నుండి వేతనాలు రావడం ఆలస్యం అయితే సదురు కాంట్రాక్టర్ మూడు నెలల వేతనం చెల్లించాలని కాంట్రాక్టు కుదుర్చుకున్నప్పుడు ఒప్పందంలో ఉన్న ఈ కాంట్రాక్టర్ 2 నెలల వేతనం చెల్లించి చేతులు దులుపుకున్నారని అనేకసార్లు కాంట్రాక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం నుండి బడ్జెట్ పెండింగ్ లో ఉందని దాటవేస్తున్నారు తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వైద్య ఉన్నత అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేసి ఇవ్వాలని లేదంటే సమ్మె నోటీసు ఇచ్చిన నాటి నుండి 15 రోజులు గడిచిన తర్వాత సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ప్రదీప్ కార్యదర్శి సుమన్ ఉపాధ్యక్షుడు వంశీకృష? కోశాధికారి భాస్కర్ ఎలీషా సుప్రజా రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# ఘన సత్కారం చేసిన తత్వమసి సేవా సమాజం

-ఎమ్మెల్యే వివేకానంద్‌కు కృతజ్ఞతల వెల్లువ





తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10:

సుచిత్ర చౌరస్తాలో ఈ నెల 6వ తేదీన నిర్వహించిన 18 పడుల మహా పడిపూజ విజయవంతం కావడంలో ఎమ్మెల్యే అందించిన సహకారానికి గుర్తుగా తత్వమసి సేవా సమాజం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మహా పడిపూజ కార్యక్రమం విజయవంతం కావడానికి నా సహాయ సహకారాలతో పాటు తత్వమసి సేవా సమాజం సభ్యుల సమన్వయం ఎంతో ప్రధాన పాత్ర పోషించింది. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దయ సర్వత్రా ప్రజలపై ఉండాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సమాజ సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష? స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృషా?రెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, జయరాం, రమేష్, వెంకటేష్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించండి

-సర్పంచ్ అభ్యర్థి తాటివార్ గంగా -రమేష్

ముధోల్:10డిసెంబర్(తెలంగాణ పత్రిక)



ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని ముధోల్ సర్పంచ్ అభ్యర్థి తాటివార్ గంగా -రమేష్ కోరారు.మండల కేంద్రమైన ముధోల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఆయా కాలనీలో ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తాటివార్ గంగా -రమేష్ మాట్లాడుతూ.. ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామంలోని ప్రధాన సమస్యలు వ్యవసాయ రహదారులు ,విద్యుత్ దీపాలు, ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తానని అన్నారు. ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ సహకారంతో సెంట్రల్ లైటింగ్ తో ఏర్పాటు చేస్తానన్నారు. నిలిచిపోయిన ఆసుపత్రి పనులను ప్రారంభించి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అర్హులైన వృద్ధులకు, వితంతువులు, పింఛన్లను మంజూరు చేస్తానని అన్నారు. గతంలో వాటర్ షెడ్ పనుల ద్వారా రైతులకు సబ్సిడీపై పనిముట్లను అందజేసినట్లు గుర్తుకు చేశారు. మీ అమూల్యమైన ఓటును పుడ్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# శివ సాయి నగర్ లో పాడైన రోడ్ల స్థానంలో సిసి రోడ్ల నిర్మాణం కై చర్యలు

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక



వర్షాలు, బాక్స్ డ్రైన్ నిర్మాణం మూలంగా పాడైన శివ సాయి నగర్ రోడ్ల స్థానంలో కొత్తగా సిసి రోడ్లు నిర్మించేలా చర్యలు చేపడతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు బాక్స్ డ్రైన్ నిర్మాణం కారణంగా ట్రాఫిక్ ను కాలనీ గుండ మళ్లించడంతో విపరీతమైన వాహనాల తాకిడితో శివ సాయి నగర్ అంతర్గత రోడ్లు గుంతలు గుంతలుగా మారి పాడయినా యని వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలని కోరుతూ బుధవారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్,శివ సాయి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నేపథ్యంలో ఆయా కాలనీలలో పాడైన రోడ్ల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చూస్తానన్నారు ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ సంక్షేమ సంఘం, సిసిఎస్ ప్రతినిధులు బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, బత్తుల రాజిరెడ్డి, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సారా అనిల్ ముదిరాజ్, గంప కృష?, జై కృష?, సంపత్, ప్రసాద్ రెడ్డి,సాయిబాబా, బాలాజీ నాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు



నార్సింగి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలో రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం మండలంలోని శంకాపూర్ గ్రామాల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థుకి మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచులుగా గెలవాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల అభిమానాన్ని పొందుతుందన్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రతి గడపకు చేరాలంటే గ్రామంలో సర్పంచ్ గెలవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.ప్రతి ఓటరు ఆ దిశగా ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు.

## అమీన్‌పూర్ స్వరూపాన్ని చిన్నాభిన్నం చేసిన జిహెచ్ఎంసి విభజనపై ఆవేదన

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక



జిహెచ్ఎంసి తాజా విభజనలో అమీన్‌పూర్ గ్రామాన్ని చిన్నాభిన్నం చేసి స్వరూపం దెబ్బతీసినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ విధానాలు పక్కనపెట్టి, ఇష్టారాజ్యంగా గ్రామ హద్దులు ముక్కలుగా చించేశారని ఆయన మండిపడ్డారు. అమీన్‌పూర్‌లోని PJR ఎంక్లేవ్, HMT కాలనీ తదితర కాలనీలను దీప్తి శ్రీనగర్‌లో కలపడం, అలాగే కిష్టారెడ్డి పేట, సుల్తానుపురం, అమీనాపూర్ భాగాలను విధ్వంసకరంగా విభజించడం దారుణమని ఆయన విమర్శించారు. అమీన్‌పూర్ గ్రామాన్ని కావాలనే కుదిపి, ముక్కలుగా చేసినట్లుగా మొత్తం ప్రక్రియ కనిపిస్తోందని రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి అధికారుల ఈ తప్పిదంపై త్వరలో పార్టీ సమావేశంలో చర్చించి చర్యల ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. జిహెచ్ఎంసి చేసిన అన్యాయాన్ని ప్రజల ముందుంచి, అధికారులను ప్రశ్నించే దిశగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని రవీందర్ హెచ్చరించారు.

# సాఫ్ట్‌వేర్ అప్డేట్‌తో విద్యుత్ బిల్లులు 60% పెరుగుదల

-పరిశ్రమలపై భారంగా మారిన కొత్త విధానం
-పటాన్‌చెరు ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి
-డీఈ కార్యాలయం ముందు పారిశ్రామిక వేత్తల ధర్నా

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక



విద్యుత్ శాఖ ఇటీవల అమలు చేసిన సాఫ్ట్‌వేర్ అప్డేట్ కారణంగా విద్యుత్ బిల్లులు సుమారు 60 శాతం మేర పెరిగిపోయాయని పటాన్‌చెరు ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పెరిగిన బిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పారిశ్రామిక వేత్తలు మంగళవారం పటాన్‌చెరులో నిరసన తెలిపారు. పటాన్‌చెరు ఐలా భవన్ నుంచి విద్యుత్ డీఈ కార్యాలయం వరకు పారిశ్రామిక వేత్తలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ డీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీఈ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. కొత్తగా అమలు చేస్తున్న విధానంపై అవగాహన లేకుండానే బిల్లులు పెంచడంపై పారిశ్రామికవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. “పగలు పనిచేస్తున్న సమయంలో ఉన్న వినియోగానికి తోడు, రాత్రి పూర్తిగా పనిచేయకపోయినా బిల్లులు పెంచడం అన్యాయం” అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలతో పోల్చితే బిల్లులు 60 శాతం పెరగడం పరిశ్రమలపై అదనపు భారం అయ్యిందని పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ -- “పాత విధానాన్ని కొనసాగించాలి. కొత్త విధానంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించే వరకు అమలు చేయకూడదు” అని డిమాండ్ చేశారు. కెపాసిటర్ల కొనుగోలుపై కూడా వారు అభ్యంతరం తెలిపారు. అకస్మాత్తుగా అందరూ కెపాసిటర్లు కొనుగోలు చేయాల్సి వస్తే భారీ ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. కెపాసిటర్ల అవసరం, పని విధానం గురించి ముందుగా విద్యుత్ శాఖ స్పష్టతనివ్వాలని కోరారు. “విద్యుత్ అధికారులు పారిశ్రామిక వేత్తలకు సాంకేతిక అవగాహన కల్పిస్తేనే కొత్త విధానం అమలు ప్రయోజనం చేకూరుతుంది” అని పారిశ్రామిక వేత్తలు స్పష్టం చేశారు.

# పాసులుంటేనే ఎంట్రీ

-మెస్సి- గోట్ ఫుట్ బాల్ మ్యాచ్ కు
-పాస్ లేకుంటే నో ఎంట్రీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక



శనివారం తెలంగాణ సీఎం మెస్సితో జరగబోయే మెస్సి- గోట్ ఫుట్ బాల్ మ్యాచ్ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం వద్ద రద్దీ ఏర్పడ కుండా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నారు. టికెట్, పాసులు ఉన్న వారు మాత్రమే స్టేడియం వద్దకు రావాలని, వారికి మాత్రమే అనుమతి ఉంటుందని మిగతా వారికి ఎట్టి పరిస్థితి లో అనుమతి ఉండదని సీపీ సుధీర్ బాబు స్పష్టం చేశారు ఈ నెల 13న జరుగుతున్న ఈ మ్యాచ్ కు అత్యంత కట్టుదిట్టమైన భారీ బందో బస్తును ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు అభిమానులు సహకరించాలని ఆయన కోరారు

# ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీ చౌరస్తాలో విషాదం బైక్‌దారుడు మృతి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్‌చేరు పి.ఎస్ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ చౌరస్తా వద్ద రాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం ప్రకారం%ొా% రెండు కార్లు పరస్పరం ఢీకొనడంతో ఒక కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ప్రయాణిస్తున్న మొగులప్ప అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు గాయపడ్డారు. ఒకరు కారు లోని వ్యక్తి కాగా, మరో వ్యక్తి బైక్‌పై ప్రయాణిస్తున్నవారని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. పటాన్‌చేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నూతన సర్పంచ్ ను సన్మానించిన బీజేపీ నాయకులు

-బోగంపాడు గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షనీయం.

హుజురాబాద్ డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక)



ఇల్లందకుంట మండల బీజేపీ నాయకుడు ఏలేటి రఘుపతి రెడ్డి సతీమణి నిర్మల భోగంపాడు గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇళ్ళందకుంట మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ,మరియు గ్రామ బీజేపీ నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలో భారతీయ జనతా పార్టీ సర్పంచి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషకరమని అన్నారు. ఈ విజయంతో మండలంలోని అత్యధిక స్థానాలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి బలపరిచిన అభ్యర్థిని ఎన్నుకున్నటువంటి గ్రామ ప్రజలకు తిరుపతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామ సర్పంచ్ అలేటి నిర్మల - రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకుల సహకారంతో అత్యధికంగా కేంద్ర ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి బోగంపాడు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట రవీందర్ రెడ్డి, జగన్ రెడ్డి,సామ జైపాల్ రెడ్డి, నర్ర భూం రెడ్డి,శీలం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఎస్ అకాడమీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఐఐటీ రామయ్య.

కోదాడ: డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ ఐఐ టీ మెడికల్ అకాడమీ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య ఐఐటీ రామయ్య బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. రామయ్య 100 వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి ఆధ్వర్యంలో యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చుక్కా రామయ్య మాట్లాడుతూ కోదాడ వంటి ప్రాంతాలలో ఐఐటీ స్థాయిలో విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నందుకు అకాడమీ యాజమాన్యాన్ని అభినందించారు. అకాడమీ భవిష్యత్తు లో కూడా మంచి ఫలితాలను సాధించాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలు అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ( జీ వీ), వైస్ ప్రిన్సిపాల్ పీ ఎన్ ఆర్, పీ ఆర్ వో మల్లికార్జున్, ఇతర సిబ్బంది పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇనగాల ఇంటింటా ప్రచారం

ఆత్మకూరు : డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి రాజు గెలుపు కోసం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామిరెడ్డి బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమం అభివృద్ధి చూసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి తోపాటు కాంగ్రెస్ బలపరిచినవార్డ్ సభ్యులందరిని అత్యధిక మెజార్టీతో ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు పరిధిలో ఉన్న వార్డు సభ్యులు గౌని రాజు, తాళ్ల కిరణ్ భయ్యా తనువుల సందీప్ బయ్య కుమారస్వామి (నెంబర్) మైనార్టీ నాయకులు కాజా తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ నగర్‌లో నాలా పనులు వేగవంతం చేయాలి

**-అధికారులకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆదేశాలు**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10:**





సుభాష్ నగర్ డివిజన్ గంప బస్తీలో జరుగుతున్న నాలానిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌బుధవారంఅధికారులతోకలిసపరిశీలించారు. ఈసందరరేగాఎమ్మెల్యేమాట్లాడుతూ,ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన నాలా పనులు పూర్తికావడంతో మురుగునీటి ప్రవాహం సాఫీగా సాగుతుందని తెలిపారు. నాలా మార్గంలో ఉన్న ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించి, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీ నరసింహ, వాటర్ వర్క్స్ జీఎమ్ మాధవి, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ, టౌన్ ప్లానింగ్ అధికారులు సురేందర్ రెడ్డి, మధు, జిహెచ్ఎంసి ఏఈ అనురాగ్, వాటర్ వర్క్స్ మేనేజర్ శివప్రసాద్, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్‌మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు బలరాం రెడ్డి, శ్రీనివాసరాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, ఆశిక్ అలీ, ఇస్మాయిల్, ప్రసాద్, శంకర్, శ్రీను, దుబాయ్ శ్రీను, దుర్గారావు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**-ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను విజయవంతం చేయాలని**
**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస్ రావు**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,10 (తెలంగాణ పత్రిక):**





పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బందికి ఎన్నికల అవగాహనా కార్యక్రమం రేపు జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పాక్షపాతంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పూర్తిస్థాయి భద్రతా ప్రణాళికను రూపొందించి పటిష్ట బందోబస్తు అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో పాపన్నపేట పోలీస్ స్టేషన్‌లో పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్తు, పోలింగ్ స్టేషన్ భద్రత, సెక్టార్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్ వంటి విభాగాల సిబ్బందికి ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్ సిబ్బంది చేపట్టాల్సిన బాధ్యతలు, అనుసరించాల్సిన విధి విధానాలు, తక్షణ స్పందన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలను ఎస్పీ ఈ సమావేశంలో వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో చిన్న చిన్న వివాదాలే పెద్ద సంఘటనలకు దారితీసే అవకాశం ఉంటుంది. అందుకే ముందస్తు భద్రతా చర్యలు తీసుకొని ప్రతి గ్రామంలో, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశాం. అధికారులు, సిబ్బంది అందరూ అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. అదే విధంగా, ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఏ చిన్న ఉద్రిక్తత అనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకూ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు,బాణసంచాపేల్చడంవంటికార్యకలాపాలక ు పూర్తిగా నిషేధమని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ లు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శైలందర్, సందీప్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కొండాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా సరోజ రెడ్డి, నియామకం

**-నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని పాటిష్టం చేసి,**
**-మహిళల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయాలని సూచించిన,**
**-శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్.**

**శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 10,( తెలంగాణ పత్రిక)**





మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కొండాపూర్ డివిజన్ సంబంధించిన మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలుగా నియమితులైన సరోజ రెడ్డి,కి నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష? యాదవ్, మహిళా మోర్చా కన్వీనర్ పద్మ, డివిజన్ అధ్యక్షులు అరవింద్, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, మహిళా మోర్చా నాయకురాలు మేరీ, చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందరరేగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకొని మహిళలంతా పనిచేయాలని సూచిస్తూ, నియోజకవర్గంలో మహిళల హక్కుల కోసం, మహిళల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు మహిళలంతా క ృషి చేయాలని ,రేపు జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో కూడా మహిళలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యక్ష ఎన్నికల్లో ఎక్కువ శాతం పోటీ చేసి అవకాశం కల్పిస్తాము కావున మీరంతా అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రజాసేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్ మహిళా మోర్చా డివిజన్ ఉపాధ్యక్షురాలుగా సుప్రజ, రెడ్డమ్మ,లావణ్య, జనరల్ సెక్రటరీలుగా పద్మజ, మంజు, సెక్రటరీ నాగమణి, బుజ్జమ్మ, ట్రెజరర్ అంజలి, అండాలమ్మ ఎగ్జిక్యూటివ్ నెంబర్లు గా నియమితులయ్యారు..

# స్నేహా సొసైటీ సేవా గుణం అభినందనీయం - నిర్మల్ జడ్జి శ్రీమతి రాధిక

**-దివ్యాంగులకు న్యాయ సహాయంలో అండగా ఉంటానని భరోసా**

**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 10, తెలంగాణ పత్రిక**







మానవ సేవే మాధవ సేవ అనే సూక్తిని ఆచరించడంలో స్నేహా సొసైటీ ముందుందని నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రాధిక ప్రశంసించారు.. స్నేహా సొసైటీ, దివ్యాంగుల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం, మానవ హక్కుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రాధిక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. దివ్యాంగుల అభ్యున్నతి కోసం సేవాభావంతో కష్టపడుతున్న స్నేహా సొసైటీని మనసూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు.. స్నేహా సొసైటీ దివ్యాంగులను అక్కున చేర్చుకొని చదువు చెప్పించి ఉపాధి కూడా కల్పించడం గొప్ప విషయం అని అభినందించారు.. మానసిక వికలాంగుల సమస్యలకు ఉచిత న్యాయ సహాయం లబ్ధి చేకూర్చే విషయాల్లో 100 శాతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.. చాలా మంది మానసిక వికలాంగులను వారి పేరెంట్స్ స్కూలులో చేర్పించక పోవడం పట్ల తప్పుబట్టారు.. అనేక మంది జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్నారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు.. స్కూల్ కు పంపిస్తేనే కదా వారికి ఒక దారి కనిపిస్తుందని, ప్రయోజకులు అవుతారని సూచించారు.. అలాంటప్పుడే ఇంకా ఎన్నో ఎన్ జి వో లు వస్తాయని సేవా కార్యక్రమాలు చేస్తాయని వివరించారు.. డిజేబుల్ ఫెసిలిటీస్ లో ప్రాక్టికల్ గా మనది డిజెబుల్ ఫ్రెండ్లీ సొసైటీ కాదని అభిప్రాయపడ్డారు.. దివ్యాంగులే సొంతంగా ఫైట్ చేసి హక్కులు సాధించుకోవాలని వ్యాఖ్యానించారు.. ఆ బాధ్యత తల్లిదండ్రులు గార్డియన్ లు తీసుకోవాలని కోరారు.. దివ్యాంగుల భవిష్యత్ కోసం భవిత సెంటర్ లు స్నేహా సొసైటీ లాంటి స్కూల్ లలో జాయిన్ చేయాలని పిలుపునిచ్చారు.. ప్రభుత్వం ద్వారా కూడా అవకాశాలు ఉంటాయని లబ్ధి పొందాలని సూచించారు.. ఏదైనా సరే విద్య ద్వారానే సాధ్యమని అందుకే దివ్యాంగ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు.. తన వంతుగా 100 శాతం సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. తన దగ్గరకు నేరుగా రాలేకపోయినా స్నేహా సొసైటీ సిద్దయ్య లాంటి వారి ద్వారా అయినా సమస్యను తన ద ృష్టికి తీసుకు రాగలిగితే సాయం చేసేందుకు సిద్ధంగా ఉంటానని జడ్జి శ్రీమతి రాధిక భరోసా కల్పించారు..భైంసా సిడిపివో రాజశ్రీ మాట్లాడుతూ మానసిక శారీరక లోపం అనేది అనుకుంటేనే ఉంటుందని ఏదైనా సాధించాలి అనుకుంటే దివ్యాంగులు సైతం అదుతేలు స ృష్టించగలరని స్నేహా సొసైటీలోని పిల్లల్ని చూస్తే అర్థం అవుతుందన్నారు.. సమాజానికి తమ బిడ్డ ఎలా అందించాలి అని డిసైడ్ అయితే అలా కల గని ప్రయోజకులుగా అందించవచ్చని అభిప్రాయ పడ్డారు.. దివ్యాంగుల తల్లిదండ్రులు భయపడవద్దని సూచించారు.. అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించే సమయంలో అన్ని వివరాలు ఇస్తే పిల్లల ఎదుగుదల బాగుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకునే వీలుంటుందని సలహా ఇచ్చారు.. స్నేహా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మహిపాల్ కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ.. భైంసాలో ఏటా డిసెంబర్ 10న మానసిక దివ్యాంగుల పాఠశాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.. దివ్యాంగులకు ఉపయోగపడేలా అవగాహన కల్పిస్తున్నాం అని వివరించారు. దేశంలో 21 రకాల దివ్యాంగులు ఉంటే కేవలం ఆరు విభాగాలకు మాత్రమే వైద్యులు ఉన్నారని మిగతా విభాగాలకు కూడా వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు.. అంతటా దివ్యాంగులకు సదరం యూడిఐడి సర్టిఫికెట్ లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో దివ్యాంగుల రెయిలింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. వికలాంగులు అందుల కోసం వారికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు మొదటి అంతస్తుల్లో కాకుండా కింద మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. దివ్యాంగులు అందులు పాడిన పాటలు చేసిన న ృత్యాలు, యోగా విశేషంగా ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో భైంసా సిడీపీఓ రాజశ్రీ స్నేహా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మహిపాల్, ఉమా మహిపాల్, సభ్యుడు శ్యాం సుందర్ లడ్డా, స్నేహా సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఐ ఎం ఎ కార్యదర్శి సూర్యకాంత్ రెడ్డి, మెడికల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సచిన్ రెడ్డి, శివ కాశీనాథ్, నాగ్ నాథ్ పటేల్, దామోదర్ రెడ్డి, రామక ృష? గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## సర్పంచ్ ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేయాలి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక**

నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చెన్నారావుపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాధారపు, నాగలక్ష్మి ప్రతాపరెడ్డి ప్రచారం లో పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి. మాధవరెడ్డి మాట్లాడుతు నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచిగా గెలిస్తేనే మన ప్రభుత్వంలో మన గ్రామాలను మనం మరింత అభివ ృద్ధి దిశగా నడిపించవచ్చు అన్నారు, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి, అభివ ృద్ధి ఏజెండాగా ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను కచ్చితంగా తీసుకెళ్లాలని గడిచిన రెండు ఏళ్లలో చేసిన అభివ ృద్ధిని అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు, ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ జిల్లా నాయకులు ఓర్సు తిరుపతి మొగిలి వెంకటరెడ్డి చెన్నారావుపేట ఎన్నికల అబ్జర్వర్ చింతల సాంబ రెడ్డి వేముల సాంబయ్య మండల నాయకులు కేతిడి విరారెడ్డి మంద యాకయ్య గౌడ్ తప్పేట రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జమిందారీ వ్యవస్థ కు వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న

**-గాజులరామారంలో ఘనంగాపండుగల సాయన్న వర్ధంతి వేడుకలను**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10:**

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిజాం నిరంకుశ పాలన మరియు జమిందారీ వ్యవస్థకు ఎదిరించి పోరాడిన బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి వేడుకలు గాజులరామారం చౌరస్తాలో బీసీ ముదిరాజ్ సంఘ నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పండుగల సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, 1860--1900 కాలంలో పండుగ సాయన్న నిజాం ప్రభుత్వ అన్యాయ పాలనను ధిక్కరించి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జమిందారీ--దేశముఖ్ వ్యవస్థలపై పోరాడిన ప్రజావీరుడు అని భావోద్వేగంతో స్మరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్, అధ్యక్షుడు దుర్గయ్య ముదిరాజ్, శ్రీధర్ ముదిరాజ్, పండగ వెంకటేష్, దొంతుల రమేష్ ముదిరాజ్, జితయ్య ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, డి. వెంకటేష్, బంటరపు లక్ష్మణ్, జెల్ల శివ ముదిరాజ్, నీరుడి శివ ముదిరాజ్, మెకానిక్ గోపాల్ ముదిరాజ్, కురాపాటి రాజు ముదిరాజ్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల విజ్ఞప్తులను దశలవారీగా పరిష్కరిస్తా కార్పొరేటర్ బన్నాల

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక**



చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలోని బస్తీల్లోని విజ్ఞప్తులను దశలవారీగా పరిష్కరిస్తానని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ కాలనీ ల బస్తీ ల అసోసియేషన్ సభ్యులు బస్తి వాసులు డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ ప్రజల విజ్ఞప్తుల మేరకు వారు కోరిన విధంగా సిసి రోడ్లు ఓపెన్ నాళాలు సేవరేజ్ లైన్లు మంచినీళ్ల లైన్లో కొరకు వినతి పత్రాలు సమర్పించిన వారికి దశలవారీగా అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# బరిలో నిల్చున్న అభ్యర్థులు ఎన్నికల నియామవాలిని పాటించాలి

-జిల్లా ఎన్నికల వ్యయ అధికారి దేవేందర్

ఆత్మకూర్: డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పోటీ చేస్తున్న సర్పంచి వార్డు సభ్యులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని జిల్లా ఎన్నికల సహాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎన్నికల వ్యయము నకు సంబంధించిన ఒకరోజు శిక్షణా శిబిరము ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా అధికారులు మాట్లాడుతూ అభ్యర్థులు ఎట్టి పరిస్థితులలోనూ ఎన్నికల నియమాలని ఉల్లంఘించకూడదని అలాగే నిబంధనల మేరకు మాత్రమే అభ్యర్థి ఖర్చు చేయవలసి ఉంటుందని ప్రత్యేక పరిశీలకులుగా వచ్చిన జిల్లా ఎన్నికల వ్యయ అధికారి దేవేందర్ తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, సహాయక వ్యయ పరిశీలకులు అశోక్ ఎంపీఓ యోగిత వివిధ గ్రామాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి స్టేజ్ టు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో బాధిత కుటుంబాలని పరామర్శలు చేసిన యలమంచి ఉదయ్ కిరణ్





శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 10.

మియాపూర్ పరిధిలో జరిగిన రెండు వేరువేరు ఘటనల్లో బాధిత కుటుంబాలను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు,ఛైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ పరామర్శించారు. మియాపూర్ ఎఫ్ సి ఐ కాలనీకి చెందిన రాజేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న వెంటనే, ఉదయ్ కిరణ్ ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, అవసరమైన సాయం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. అదే విధంగా, మియాపూర్ క ృష? సాయి అపార్ట్‌మెంట్‌కి చెందిన పెనుగొండ నవీన్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మ ృతిచెందిన నేపథ్యంలో, ఉదయ్ కిరణ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భనల్లో శరత్, క ృష?, వంశీ, రత్నాచారి, ప్రవీణ్, వినోద్, వాసు, సతీష్, వినయ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ కి వినతి

హుజురాబాద్ డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్, మారబోయిన అంజిబాబు జమ్మికుంట మండల విద్యాధికారి హేమలతకి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.. కొద్దిపాటి జీతంతో పని చేస్తున్నప్పటికీ టీచర్స్ కి 8 గంటల పని కంటే ఎక్కువ చెపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో ఉద్యోగ భద్రత లేకుండా ఏ సమయంలోనైనా తొలగించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పిఫ్, ఈఎస్ఐ బెనిఫిట్ అందరికి లేదని, సాధారణ సెలవులు కల్పించాలని, ప్రభుత్వ సెలవు దినాలలో అదనంగా పని చేసినట్లయితే జీతం యాజమాన్యం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయురాలకు ప్రతి పాఠశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళ టీచర్స్ కి కనీసం క్లాస్ లో కూర్చోకుండా చేస్తున్నారని, వరుసగా 9గంటలు కూర్చోకుండా ఇబ్బందులకు గురిచేస్తురాని, నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓ ని కోరారు.. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# మొదటి విడత పోలింగ్ సిద్ధమైన జిల్లా యంత్రాంగం

-ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు కలెక్టర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక).

ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. యం. సంతోష్ సూచించారు.

1) ఓటర్ కార్డు
2) ఆధార్ కార్డు
3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు
4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్
5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
6) డ్రైవింగ్ లైసెన్స్



7) పాన్ కార్డ్
8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధ ృవీకరణ పత్రాలు
9) ఇండియన్ పాస్పోర్ట్
10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
11) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు
12) ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు
13) దివ్యాంగుల గుర్తింపు కార్డు



14) పట్టాదార్ పాస్ పుస్తకం
15) రేషన్ కార్డు
16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం
17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్
18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు.

పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య సూర్తీని చాటాలని కలెక్టర్ సంతోష్ కోరారు.

# సమాజంలో మార్పుతో కూడిన అభివ ృద్ధి సాధించాలంటే పౌరులు యుద్ధాలు, త్యాగాలు చేయాల్సిన అవసరంలేదు

-చేయాల్సిందల్లా కేవలం.. పోలింగ్ రోజు నీకున్న ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడమే,నీ కర్తవ్యం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక).

నెరవేర్చాల్సిన రోజున బాధ్యరాహిత్యంగా వ్యవహరిస్తే.. సమాజమే కాదు... దేశం కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇలాంటి విషయాలపై ఎన్నికల వేళ ఇబ్బడిముబ్బడిగా కొన్ని సందేశాలు వైరల్‌గా మారాయి. మార్పుకోసం సామాజిక కార్యకర్తలు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు తమవంతు ప్రయత్నం చేస్తున్నారు.ఎవరు మారాలి.. ఎందుకు మారాలి.. మార్పు గురించి.. ఎక్కడైనా ఎవరైనా చెబితే అంతా చేసేద్దాం అనేంత ఉత్సాహం వస్తుంది. కానీ చేయం. ఎందుకు అంటే అలసత్వం. చాలా మందికి వాయిదాలు వేసుకుంటే పోయే ఒక దురలవాటు ఉంటుంది. కొన్నివిషయాల్లో వాయిదాలు కలిసివచ్చినా.. కొన్నిచోట్ల మంచిది కాదు. అలాంటి వాటిలో ఓటు.. ముందువరుసలో ఉంటుంది.

ఓట్ల పండుగకు రాష్ట్రం ముస్తాబు – పోలింగ్ కోసం సర్వం సిద్ధం

ఉదాహరణకు ఒక వ్యక్తి 60 ఏళ్లు జీవిస్తాడు అనుకుంటే ఐదేళ్లకోమారు వేసే ఓటును కేవలం 8 సార్లు మాత్రమే వినియోగించుకోగలడు. ఈ 8 సార్లు తను తీసుకునే నిర?యంపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. 6దశాబ్దాల జీవితకాలంలో అత్యంత తక్కువ సార్లు వచ్చే ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి విధి. భారతదేశ భవితకు కీలకమైనది ఓటుహక్కు : దేశం గురించి ఆలోచన చేసే ప్రతిఒక్కరూ నేను మారాలి అని ముందడుగువేస్తే సమాజం బాగుపడుతుంది. ఆ మార్పు అనేది.. ముందు నీతో ప్రారంభం కావాలి. మరి దేశం బాగుపడాలంటే పాలించే నాయకులు.. మంచి వారై ఉండాలి. ఇది ఎప్పుడు సాధ్యం అవుతుంది



అంటే.. ఓటరు దేవుడు సరైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే. కీలకమైన ఈ విషయం దగ్గరకు వచ్చేసరికి ఎన్నో అడ్డుగోడలు ఎదురొచ్చి జనం.. దేశాభివ ృద్ధిని కాలరాస్తున్న

# ఏకగ్రీవ సర్పంచును సన్మానించిన బాల్యమిత్రులు

-గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించాలి.
-అడ్వకేట్ లాలు సైదులు.

డోర్నకల్, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎలమంచిలి తండా గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో తండా గ్రామపంచాయతీ ఏకగ్రీవ సర్పంచిగా బానోతు బద్రు నాయక్ ఎన్నుకున్నారు. 1996- 1997 టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రులు వాళ్ళ మిత్రుడు సర్పంచ్ గా ఎన్నికైన విషయాన్ని తెలుసుకొని ఈరోజు ఎలమంచిలి తండా గ్రామపంచాయతీకి చేరుకొని శాలువాతో సత్కరించడం జరిగింది. బాల్య మిత్రులు మాట్లాడుతూ 28 సంవత్సరాల క్రితం మేమందరం కలిసి చదువుకున్న సమయంలో అప్పటికే మా మిత్రుడు సమాజ సేవకుడిగా ,రాజకీయ లక్షణాలు కలిగి ఉన్నాడని, ఆ పదవికి నీపై నమ్మకం పెట్టుకొని నిన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న వాళ్లందరికీ గ్రామ అభివ ృద్ధి చేస్తూ గ్రామ ప్రజల దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలని వాళ్లు కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లాలు నాయక్, సైదులు, పెద్ద బోయిన



రంగయ్య, వెంకటరెడ్డి, క ృష? ప్రసాద్ ,రవి, కళింగ రెడ్డి ,వీరన్న, తదితర బాల్యమిత్రులు పాల్గొన్నారు.

## ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......

జిల్లాలో ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి . ప్రావీణ్య సూచించారు.

1) ఆధార్ కార్డు
2) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు
3) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్
4) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
5) డ్రైవింగ్ లైసెన్స్
6) పాన్ కార్డ్
7) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధ ృవీకరణ పత్రాలు
8) ఇండియన్ పాస్పోర్ట్
9) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
10) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు
11)ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు
12) దివ్యాంగుల గుర్తింపు కార్డు
13) పట్టాదార్ పాస్ పుస్తకం
14) రేషన్ కార్డు
15) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం



16) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్
17) ఆర్.జి.ఐ.ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు
18) ఎంపీలకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు

ఓటర్లు పై వాటిలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య సూర్తీని చాటాలని కలెక్టర్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక

-తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో

శివంపేట/తెలంగాణ పత్రిక 10

పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గణ విజయం సాధించడం ఖాయమని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేశం తో పాటు కాముని నాగేష్ బీజేపీ పార్టీ మండల సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ జంగం నాగేష్ కాంగ్రెస్ పార్టీ నుండి తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరారు. చేరిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్తా చేరిక అయిన వారిని అభినందించి శాలువతో



ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బ రమేష్



గుప్తా, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్,గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్,మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**-మానవ హక్కులు మన రోజువారి అవసరాలు**
**-అవగాహన సదస్సు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంటు అధారిటీ సభ్యులు మరియు మాజీ ఆర్టిఐ చీఫ్ కమిషనర్**

కోదాడ : డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మానవ హక్కుల పై అవగాహన సదస్సు ను మంగళవారం కోదాడలోని ఆర్ కె కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించినారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్. వర్రె వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ మానవ హక్కులు ఈ యుగంలో అత్యవసరమని ఈ అంశాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. ఏ దేశం అభివ ృద్ధి చెందాలంటే మానవ హక్కుల పరిరక్షణ మరియు చట్టాల అమలు తప్పనిసరి అని అన్నారు. సామాజిక ఆర్థిక సాంకేతిక రంగాలలో ఎంత వేగంగా మార్పులు వచ్చినా ప్రతి మనిషి యొక్క ప్రాథమిక ఆశయాలు మాత్రం ఒకటేనని సురక్షిత జీవనం సమానత్వం గౌరవం న్యాయం మరియు అవకాశాలు ఇవి ప్రత్యేక హక్కులు కావు ఇవి మానవునికి సాహజ సిద్ధంగా లభించాల్సిన హక్కులు మానవ హక్కులంటే జీవించే హక్కు, స్వేఛ్ఛ ,విద్య ఆరోగ్యం ,సమానత్వ అభివ ృద్ధి స్వేఛ్ఛ? ఇవి మనిషిని వివక్ష, అన్యాయం, దోపిడీ నుండి రక్షిస్తాయి కావున మానవ హక్కులు ఈ యుగంలో అత్యవసరమని చెప్పడం అంటే నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న సవాలను ద ృష్టిలో ఉంచుకొని ఈ హక్కులను మరింత బలపరాల్చిన అత్యవసరం గుర్తుచేయడం ఉన్నదని మానవ హక్కులు ఈ అత్యవసరం మాత్రమే కాదు రేపటి శాంతి ప్రగతి మరియు సమానత్వానికి పునాది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యద్రమాద క ృషా?రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చేకూరి శివ, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు పగిడిపల్లి ఏసు పాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నం సత్యనారాయణ రావు లక్ష్మి కాంతారెడ్డి, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అహ్మదు, కోదాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, సైదులు, కొమ్మారెడ్డి జోసెఫ్ రెడ్డి, గోవిందరెడ్డి, మజాహారు, రషీదు నాగేంద్రబాబు, పున్నయ్య, అఖిల్, నిఖిల్, శ్రీను, మాతంగి శ్రీను, శంకర్ మరియు తదితరు కార్యకర్తలు యువకులు పెద్దలు పాల్గొన్నారు.



## ముగ్గురు కేంద్ర మంత్రులను కలిసి నిజామాబాద్ జగిత్యాల సమస్యలు విన్నవించిన ఎంపీ అర్వింద్





నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 10, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, అశ్విని వైష?వ్ లను వేర్వేరుగా కలిశారు. ఈ సందరరేగా నిజామాబాద్ జగిత్యాల జిల్లాలకు సంబంధించి పలు విజ్ఞప్తులను అందజేశారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష?వ్ ని కలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పిట్ లైన్ ల ఏర్పాటు, పార్లమెంట్ పరిధి మీదుగా పలు రైళ్ల పొడగింపులు, వందే భారత్ సహా పలు నూతన రైళ్ల మంజూరు, అయ్యప్ప స్వాముల కొరకు కొల్లాంకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా కేంద్ర జాతీయ రహదారులు రవాణా శాఖ మంత్రి గడ్కరీ ని కలిసి జగిత్యాల జిల్లాలో NH 61,63 లలో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం, అంబారీపేట అంతర్గాం గ్రామాల వద్ద ఫ్లైఓవర్లు మరియు అండర్ పాసుల నిర్మాణాలు చేపట్టాల్సిందిగా కోరారు. మంజూరుకు తక్షణమే మౌఖికంగా హామీ ఇచ్చి, సాంకేతికంగా సాంకేతికంగా మంజూరుకు తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రి దుర్గా దాస్ ఉయికే ను సైతం కలిసిన ఎంపీ జగిత్యాల జిల్లాలో బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు హై లెవెల్ బ్రిడ్జిని చేపట్టాలని కోరగా, గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందరరేగా ఎంపీ అర్వింద్ మంత్రి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు..

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి దీటైన నాయకుడు వేమూరి సతీష్

**- రామాపురం నీటి కొరతను తీరుస్తా**
**- గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లుల అనుమతులకై కృషి చేస్తా**

కోదాడ: డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ బలపర్చిన గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామంలోని వాటర్ ట్యాంకులను నిర్మించి మంచినీటి కొరతను తీరుస్తానని సర్పంచ్ అభ్యర్థి వేమూరి సతీష్ అన్నారు. మంగళవారం గ్రామములో పెద్ద ఎత్తున వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం కట్ట కొమ్ముగూడెం రామాపురం గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా వేమూరి సతీష్ అనే నేను పోటీ చేస్తున్నాను ఎన్నికల గుర్తు ఉంగరం పై గ్రామ ప్రజలు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ముఖ్యంగా గ్రామంలో ఉన్న నిరుపేదలకు సుమారు 200గృహాలు అవసరం ఉన్నదని తెలిపారు ఇల్లు కావాల్సిన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న కాలనీలలో ప్రజల నీటి కొరత తీర్చేందుకు నా సొంత ఖర్చులతో నాలుగు బోర్లు వేయించి మినీ వాటర్ ట్యాంకులు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజల నీటి కొరత లేకుండా కంకణం కట్టుకొని సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు తన గుర్తు ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో తిప్పిరిశెట్టి కృష్ణ, పాయల కోటేశ్వరరావు, రాయబారం వెంకటేశ్వర్లు, కీత వెంకన్న నల్లబోతు సత్యనారాయణ షేక్ హసన్, గన్నా అశోక్, టిప్పరి శెట్టి కిరణ్, వేముల వెంకటేష్ ,షేక్ ఖాసిం ,మీసాల లింగయ్య, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 10 :(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం సందర్శించారు. హత్నూర మండలం కేంద్రం లో గల సాంఘిక సంక్షేమ గురువుల పాఠశాలలో, సంగారెడ్డి మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం,అల్పాహారం, భోజన వసతి, షామి యానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేసారు. పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటు పాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బంది కి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని చెప్పారు. చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పోలింగ్ అధికారులు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## కోహీర్ మండలం లో పర్యటించిన ఎమ్మెల్యే మాణిక్ రావు గారు

జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం లో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కోహీర్ మండలం పర్వపల్లి బడంపేట్ మానియరపల్లి ఖానాపూర్ కొత్తూరు గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు ఇతర ముఖ్య నాయకులతో పర్యటించి బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు ముఖ్య నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు




## మానవ హక్కులను రక్షించుకోవాలి.

**- బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు పిలుపు!**

కోదాడ: డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక)



రాజ్యాంగం ద్వారా మానవులకు కల్పించబడిన హక్కులను రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు పిలుపునిచ్చారు. రెండవ ప్రపంచ యుద్ధంలో మానవుల పై అనేక దురా గతాలు చోటుచేసుకుని, మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందన్నారు. మనుషుల పై జరిగే దాడులను నిరోధించి, వారి గౌరవాన్ని కాపాడే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10విశ్వ మానవ హక్కుల ప్రకటనను ఆమోదించిందన్నారు. అసమానతలు ,వివక్ష , అణిచివేత లాంటి వాటికి వ్యతిరేకంగా మానవ హక్కుల కోసం జరుగుతున్న పోరాటాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుల, జాతి, లింగ, మత భేదం లేకుండా స్వేచ్ఛ, సమానత్వం ,భావ ప్రకటన లాంటి హక్కుల కోసం డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం ప్రకటించబడిందని తెలిపారు.

## మాల్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పడకంటి శేఖర్ గౌడ్

**- యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహా**



యాచారం,డిసెంబరు 10( తెలంగాణ పత్రిక):

యాచారం మండలం మాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పడకంటి శేఖర్ గౌడ్‌ను పార్టీ నాయకత్వం ఖరారు చేసింది.ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయాన్ని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహా బుధవారం ప్రకటించారు.ఈ సందర్భంగా మస్కు నర్సింహా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు సహా ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పక్షాన ఏకతాటిపై పని చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థులుగా పార్టీ నాయకత్వం ఖరారు చేసిన వారిని గెలిపించాలని అన్నారు. కొంతమంది పార్టీ నాయకత్వం, నిర్ణయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని కార్యకర్తలు, నాయకులు వారిని నమ్మవద్దని చెప్పారు.ఎంతటి వారైనా పార్టీ నిర్ణయం మేరకు నడుచుకోవాలని నాయకత్వం నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తే వేటు తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్,సీనియర్ నాయకులు లిక్కి రాజారెడ్డి,మాస బాలరాజ్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షులు గుడుగుంట్ల రమేష్,పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా కమటం శ్రీలత



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10:

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళా విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కమటం శ్రీలత నియమితులయ్యారు. హబ్సిగూడలోని కార్యాలయంలో రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ చేతుల మీదుగా బుధవారం కమటం శ్రీలత నియామక పత్రం అందుకున్నారు. అనంతరం కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కమటం శ్రీలత మాట్లాడుతూ "తన పై నమ్మకం ఉంచి ఈ పదవి కట్టబెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మహిళల అభివృద్ధి, స్వావలంబన కోసం నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో, ఆర్థికంగా ఎదగడానికి సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. కొత్తగా ఏర్పడిన కార్యవర్గంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలిగా భూమ శివరంజని, జిల్లా సెక్రటరీగా కొట్టే అరుణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా గాజుపాటి ఆండాలు, శేరిలింగంపల్లి కన్వీనర్‌గా శీలం మమత, డివిజన్ అధ్యక్షురాలిగా తేలు సునీతలు నియమితులయ్యారు. తమకు బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మకు కొత్తగా నియమితులైన సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రంలో వసతుల తనిఖీ.

- జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్



భిక్కనూరు, డిసెంబర్ 10 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ బుధవారం సందర్శించి పరిశీలించారు, మొదట విడత 11 తేదీన గురువారం నిర్వహిస్తున్నటువంటి గ్రామ పంచాయతీ ఏన్నికల నిర్వహణ ఉద్యోగులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు,ఏన్నికలు పకద్బందీగా నిబంధన లకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు, కలెక్టర్ వెంట ఏన్నికల అధికారులు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏన్నికల సామాగ్రి పంపిణీ



భిక్కనూరు, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొదటి విడతగా జరుగుతున్న స్థానిక గ్రామ పంచాయతీ ఏన్నికల నిర్వహణ కోసం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా గ్రామల వారిగా ఏన్నికల సామాగ్రిని బుధవారం ఏన్నికల నిర్వహణ అధికారులకు అందజేశారు, ఈ సందర్భంగా గ్రామల వారిగా తీసుకున్న ఏన్నికల సామాగ్రిని సిబ్బంది సరిచూసుకొని గ్రామల్లోకి పోలీస్ బందోబస్తుతో తరలి వెళ్లారు.

# ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి: అడిషనల్ డీసీపీ అడ్మిన్





తెలంగాణ పత్రిక డిసెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ. ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని, ఎన్నికలను విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిం చాలని సూచించారు. ఎన్నికల విధులలో సిబ్బంది చేయ వలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ఈ సందర్భంగా వివరించారు.

# పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 7 స్క్రీన్లు ఏర్పాటు
- 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

తెలంగాణ పత్రిక డిసెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

గ్రామ పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్‌ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7మండలాలకు సంబంధించి జరుగుతున్నాయని, వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్‌లో మానిటరింగ్ సెల్‌లో 7స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటీ విడత పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి, సజావు ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు ఈడిఎం దుర్గా ప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# చట్టం ముందు అందరూ సమానులే అని చట్టం ఏ ఒక్కరికి చట్టం కాదని

- భయపెట్టి నేరాంగీకారం చేయించడం నేరం

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 10

భయపెట్టి బెదిరించి నేరాన్ని అంగీకరింపజేయడం చట్ట ప్రకారం నేరమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తెలిపారు. బుధవారం హుజూర్నగర్ స్థానిక గ్రీన్ ఉడ్ పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 32 వరకు పౌరులకు ప్రాథమిక హక్కులు లభించాయని వాటికి విఘాతం కలిగించటం శిక్షార్హమన్నారు. జాతి మత లింగ వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు రాజ్యాంగ ద్వారా కల్పించబడ్డాయన్నారు. పౌరులకు లభించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లయితే ఆర్టికల్ 226 ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని, ఆర్టికల్ 32 ద్వారా భారత దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన



న్యాయం పొందవచ్చును అన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలందరికీ నిర్బంధ విద్య రాజ్యాంగం ద్వారా లభించిందని అలాగే చట్టం ముందు అందరూ సమానులే అని చట్టం ఏ ఒక్కరికి చట్టం కాదని రాజ్యాంగం ద్వారా స్పష్ట పరచడమైనది అన్నారు. పౌరులందరికీ స్వేచ్ఛ సమాన హక్కులు ప్రసాదింప చేయబడినప్పటికీ సహేతుకమైన కారణాల చేత కొన్ని సందర్భాలలో ఆంక్షలు విధించడం కూడా జరుగుతుందని అది రాజ్యాంగం ద్వారా సమర్ధనీయమేనన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు కల్పించినప్పటికీ మహిళల, బాలికల హక్కుల పరిరక్షణ కొరకు వారికి కొన్ని ప్రత్యేక చట్టాలు చేయబడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు సైదులు, ఏజీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు బాలకృష్ణ, నారాయణరెడ్డి, సైదా హుస్సేన్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, ఉదారి యాదగిరి, బుడిగ నరేష్, సంధ్యారాణి, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, చైర్మన్ లూర్దు మర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ సైదా నాయక్, మండల న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాని అభివృద్ధి చేసి చూపిస్తా

- నన్నేబోయిన పార్వతి లింగయ్య యాదవ్
- ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క ఇంటికి అందేలా కృషి చేస్తా

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిపించి నన్ను ఆశీర్వదించగలరు గ్రామా ప్రజలకు ప్రభుత్వం నుంచి నచ్చే ప్రతి ఒక్క పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరవేసేందుకు కృషి చేస్తాను అని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి నా యొక్క కత్తెర గుర్తు పై ఓటు చేసి గెలిపించగలరు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పెట్టిందని. 200 యూనిట్ల కరెంటు, సన్న బియ్యం ఇందిరమ్మ చీరలు, ఉచిత బస్సు, రుణమాఫీ, అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి కావున గ్రామంలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తు న్నారని అన్నారు.



గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించగలరు గ్రామనికి సేవ చేసే అవకాశం మాకు కల్పించగలరు అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మొదటి విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు సర్వం సిద్ధం
- ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- రఘునాథపాలెం రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా రఘునాథపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్‌లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పలు సూచనలు చేస్తూ, ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ తీసుకోవడం, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్



సీలింగ్, ఓట్ల కౌంటింగ్, సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారు, వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిసెంబర్ 11 గురువారం మొదటి విడతలో జిల్లా నందు ఏడు మండలాలలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు



ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి.నరసింహారావు, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక

తిమ్మంపేట గ్రామములో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తిమ్మంపేట గ్రామ మాజీ సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ నరహరి భాస్కర్-రమాదేవి తల్లి అయినా నరహరి సరోజన ఇటీవల అనారోగ్యముతో చనిపోవడం జరిగింది విషయం తెలుసుకొని ఆ యొక్క కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య గ్రామ ముఖ్య కార్యకర్త అల్లెపు మహేందర్ అనారోగ్యముతో ఇటీవల చనిపోవడం జరిగింది ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు సుఖినే రాజేశ్వర్ రావు,



నియోజకవర్గ యూత్ కన్వీనర్ క్లస్టర్ ఇంచార్జ్ శానబోయిన రాజుకుమార్, బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అక్కపెల్లి సుజాత -సాంబశివుడు,మండల్ నాయకులు తోటకూరి రాజు ,సీనియర్ నాయకులు అనుమాండ్ల సమ్మిరెడ్డి,మాజీ సర్పంచ్ అక్కపెల్లి సుధాకర్, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్,



గ్రామ పార్టీ అధ్యక్షులు ధోనపాటి జెనార్దన్ రెడ్డి, ఎలకంటి కుమారస్వామి, మోడెం రాజమౌళి, తోటకూరి శ్రీనివాస్, తోటకూరి రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ నరహరి సునీత -రాజ్ కుమార్, దండు రాజు, తెప్పే శెంకర్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ల పై బీసీలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పండి

- జనరల్ స్థానాల్లో బీసీలను సర్పంచ్ వార్డు మెంబర్ లను అత్యధికంగా గెలిపించి అగ్రవర్ణ పార్టీల భరతం పట్టాలి
- జక్కె వీరస్వామిగౌడ్ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్
- సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు

హుజురాబాద్ డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

42 శాతం రిజర్వేషన్ల పై స్థానిక సంస్థల్లో బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలకు రాజకీయ అధికారం దక్కాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను రాజకీయ పార్టీలకతీతంగా బీసీలు ఐక్యమత్యంతో బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో బీసీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జక్కె వీరస్వామిగౌడ్ రాష్ట్రంలోని బీసీలకు పిలుపు నిచ్చారు జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాజకీయరంగంలో రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని అలా కాకుండా జీవో నెంబర్ 46 ద్వారా బీసీ రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం17 శాతం కు తగ్గించి మోసం చేశారన్నారు అలాగే బీసీ బిల్లును గవర్నర్ దగ్గర పెండింగులో పెట్టి బీసీ రిజర్వేషన్లు అడ్డుపడ్డది బీజేపీ పార్టీ అని 33 శాతం రిజర్వేషన్ ను 22 శాతానికి తగ్గించి బీసీలను రాజకీయంగా అణిచి వేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని ఈ మూడు పార్టీలకు గుణపాఠం రావాలంటే బీసీలు సంఘటితం అయ్యి ఈ పార్టీలను బొంద పెట్టాలని వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు.బీసీలకు రావలసిన 3,400 బీసీ రిజర్వు స్థానాలను జనరల్ స్థానాలుగా మార్చారని దీనితో జనరల్ స్థానాలు అంటే అగ్రకులాలవే అని భ్రమలలో ఉండి అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో బీసీల ఓట్లను తమ నోట్లతో కొనుగోలు చేసి బీసీ అభ్యర్థులని ఓడించాలని కుట్రలు చేస్తున్నారని అత్యధిక జనాభా ఉండి కూడా అగ్రకులాల అభ్యర్థులు విసిరిన ఎంగిలి మెతుకుల కోసం ఆశపడి వజ్రాయుధం లాంటి ఓటును అగ్రకులాల పార్టీలకు వేసి మోసపోవద్దని బీసీల తలరాతలు మారాలంటే బీసీల ఓటు బీసీలకే వేసుకుని ఓటు మనదే సీటు మనదే అనే స్ఫూర్తితో ఎన్నికల్లో బీసీలంతా వ్యవహ రించాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతాలలో 90% నివసించేది బీసీ ఎస్సీ ఎస్టీ లేనని 90 శాతం జనాభా ఉన్న బహుజనులు 9% ఉన్న అగ్రకులాలకు ఓటు వేయ వద్దని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులకు ఎస్సీ ఎస్టీలు మైనార్టీలు కూడా అండగా నిలబడి సహకరించాలని అంతిమంగా తెలంగాణ రాష్ట్రంలో పల్లె నుండి పట్నం వరకు బహుజన రాజ్యాధి కారానికి బాటలు వేయాలని జక్కె వీరస్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 11,14,17 తేదీల్లో జరుగబోవు సర్పంచ్ ఎలక్షల్లో బీసీలు ఇకనైనా సోయి తెచ్చుకొని నోటుకు మద్యానికి ఆశపడకుండా ఓటు వేయాలని కోరారు.



# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు: డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో, నీరు కుళ్ళ,పెద్దాపూర్, అక్కంపేట గ్రామాలలో నిర్వహిం చిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై దిశాని ర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో విఫలమైందని, ఆ పార్టీ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. మండలంలోని గ్రామాలలో ఏనాడు జరగని అభివృద్ధి మన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందని గుర్తుచేశారు.గ్రామాలలో మనం చేసిన అభివృద్ధి



కళ్ళముందు కనిపిస్తున్నది ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని అన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులను కంటికి రెప్పలా కాపాడు కుంటానన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లతాకుల సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ



రేవూరి సుధాకర్ రెడ్డి, నాయకులు కాను గంటి సంపత్ కుమార్, బుచ్చిరెడ్డి, ఎండి అంకుస్, ఆత్మకూర్ సర్పంచ్ అభ్యర్థి పాపని రూపాదేవి రవీందర్, వార్డు సభ్యుల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో బాధిత కుటుంబాలని పరామర్శలు చేసిన యలమంచి ఉదయ్ కిరణ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 10.

మియాపూర్ పరిధిలో జరిగిన రెండు వేరువేరు ఘటనల్లో బాధిత కుటుంబాలను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు,ఛైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీ యల మంచి ఉదయ్ కిరణ్ పరామర్శించారు. మియాపూర్ ఎఫ్ సి ఐ కాలనీకి చెందిన రాజేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న వెంటనే, ఉదయ్ కిరణ్ ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, అవసరమైన సాయం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. అదే



విధంగా, మియాపూర్ కృష్ణ సాయి అపార్ట్‌మెంట్‌కి చెందిన పెనుగొండ నవీన్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో, ఉదయ్ కిరణ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భనల్లో శరత్, కృష్ణ, వంశీ, రత్నాచారి, ప్రవీణ్, వినోద్, వాసు, సతీష్, వినయ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# హర్ష బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి

సదాశివపేట,డిసెంబర్10, (తెలంగాణ పత్రిక)

సదాశిపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హర్ష బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవానికి మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట నాయకులు శివరాజ్ పాటిల్, చింత సాయి నాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరి రమేష్, మాజీ కౌన్సిలర్లు ఇంద్రమోహన్ గౌడ్, విద్యా సాగర్రెడ్డి, శ్రీనివాస్, ఆకుల శివ, కోడూరి అంజయ్య బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది క్రిష్ణ, విశ్వనాథం, పట్నం సుభాష్ మరియు పట్టణ పుర ప్రముఖులు బంధు మిత్రులు పాల్గొన్నారు.



# ఈవీఎంలు,బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




రంగారెడ్డి డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక ):

ఈవీఎంలు,బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్‌లోని ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు.కలెక్టర్ గోదాము సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి యంత్రాలను పరిశీలించడం జరిగింది. అనంతరం వారి సమక్షంలో సీల్ వేయించడం జరిగినది.ఈ కార్యక్రమం లో రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి,తహశీల్దార్,వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు,సంబంధిత అధికారులు,రాజకీయ పార్టీలు నుండి ఎన్.రవి కుమార్,కె.సతీష్ కుమార్,సయ్యద్ సిరాజ్,ఎన్.నర్సింహా రెడ్డి, కె.బాల్‌రాజ్,అర్షద్,అబ్దుల్ బారీ,ఎన్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తోడ్పడండి ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయండి

- మాసాయిపేట సర్పంచ్ అభ్యర్థి వీరన్న గారి కృష్ణారెడ్డి

వెల్దుర్తి మండల ప్రతినిధి,డిసెంబర్,10 (తెలంగాణ పత్రిక):



మాసాయిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వీరన్న గారి కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మాసాయిపేట గ్రామ అభివృద్ధికి బాటిల్ వేయాలని పలువురు నాయకులు కోరుచున్నారు కృష్ణారెడ్డి గారు గతంలో ఎంపీటీసీగా గ్రామానికి ఎన్నో సేవలు అదించాడని గ్రామం లో అందరితో నోటిలో నాలుకల మెదులుతాడని చిన్నతనం నుండే గ్రామానికి ఎన్నో సేవా కార్య క్రమాలు చేశారని అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలుచుకున్నట్లయితే గ్రామ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన పలువురు అభిప్రాయపడుతున్నారు మాసాయిపేట గ్రామం ఉద్యమాలకు పురిటి గడ్డ లాంటిదని అలాంటి చైతన్యవంతమైన గ్రామపంచాయతీకి కృష్ణారెడ్డి లాంటి నాయకున్ని ఎంచుకొని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి సహకరించాలని వారు కోరారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్ సందర్శించిన ఏసిపి వసుంధర యాదవ్



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

గురువారం జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎర్రుపాలెం మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్ సందర్శించారు. ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సమన్వయం పాటిం చాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని,శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు,స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.

# సంగారెడ్డి పంచాయతీ ఎన్నికలకు బంధువస్తు జిల్లా ఎస్పీ

సంగారెడ్డి డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 11వ తేదీన జరుగుతున్న పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఏడు మండలా ల్లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్నికల విధులకు వెళ్లిన పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి, పోలింగ్ కౌంటింగ్ మూసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి విలేజ్లో ఏ చిన్న ఘటనలు జరగకుండా చూసు కోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఆయన తెలిపారు. ప్రతి విషయంలో చురుకుగా ప్రవర్తించి విధి నిర్వాలను సక్రమంగా పనిచేయాలని ఆయన తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ గారి ఘన సన్మానం



తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు, కొత్త శక్తిని తీసుకు వస్తున్న నాయకత్వంగా అభివర్ణించబడుతున్న సంగీతం శ్రీనివాస్ గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ గారు ప్రత్యేకంగా కలసి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

## బెల్లాల్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్గా పని చేసిన అనుభవం జల్లా అన్నపూర్ణ గౌడ్ కి ఉంది ప్రస్తుతం రెండో వార్డ్ మెంబర్గా పోటీలో ఉన్నారు

**- నన్ను గెలిపి స్తే రెండవ వార్డ్ దత్తతగా తీసుకొని వార్డును డెవలప్మెంట్ చేస్తాను**

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. డిసెంబర్.10.



ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బెల్లల్ గ్రామ పంచాయతీకి చెందిన జల్లా అన్నపూర్ణ గౌడ్ గతం నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారు ప్రస్తుతం కూడా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా పని చేస్తున్నారు మరియ గ్రామం కోసం ఇందిరమ్మ కమిటీలో కమిటీ మెంబర్గా కూడా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు తమ గ్రామానికి 16. మంజూరు చేయించారు ఇంకా 20 ఇండ్లు మంజూరు కోసం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని అడగడం జరిగింది ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ రావడం వల్ల అది పెండింగ్లో ఉంది తనకు గ్రామంలో మంచి చెడు ఎటువంటి కార్యక్రమాలకు కూడా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారు రాత్రి పగలు అనే తేడా లేకుండా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతారు. నీలకంఠ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా పని చేశారు ఆయన ప్రతి ఒక్కరు ని కలుపుకొని పోవడంలో ఆయన నెంబర్ వన్ ఆయనకు తిరుగులేదు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహాయంతో రెండవ వార్డులో అన్నపూర్ణ గౌడ్ ను గెలిపిస్తే తమ గ్రామాన్ని దత్తత తీసుకోనీ డెవలప్మెంట్ చేయాలనుకుంటున్నాను ఈ దత్తత విషయం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి గారి సాయంతో తన వార్డులో ఉన్న మైనార్టీలందరికీ మరియు గ్రామంలో ఉన్న అందరికీ నేను దగ్గర ఉండి పని చేయిస్తాను దయచేసి అందరూ నన్ను ఓటు వేసి గెలిపించాలని రెండు చేతులు ఎత్తి నమస్కారం చేస్తున్నాను ఇట్లు మీ గ్రామ పంచాయతీలో నివాసముంటున్న జల్లా అన్నపూర్ణ గౌడ్ జై కాంగ్రెస్ జై తెలంగాణ.

## నేడు ఉదయం ఏడు గంటల నుండి 1:00 వరకు పోలింగ్

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**



కామారెడ్డి ,డిసెంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో 2వ సాధారణ గ్రామ పంచాయితి ఎన్నికలు 2025 సందర్భంగా మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రేపు డిసెంబర్ 11 వ తేదిన ఉదయం 7.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేయడం జరిగింది

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక). 10/12



జోగుళాంబ గద్వాల్ జిల్లా, ఎస్పీ జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు గద్వాల, ధరూర్, గట్టు, కె. టి. దొడ్డి మండలాల్లో 11-12-2025న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహిం చేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడమైనది. 1. మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో 163 BNSS (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడ రాదు. 2. పోలింగ్కు ముందు నుండి అనగా 09-12-2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. 3. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదు. 4. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి. ప్రతి బూత్కు ఒక టేబుల్ మరియు రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడతాయి. బూత్ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదు. 5. బూత్ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి మరియు స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలి. 6. ఓటు వేయడానికి బూత్ లోకి వచ్చే వారికి ఇచ్చే చీటీ లో వర్డ్ నెంబర్, ఓటరు క్రమ సంఖ్య ను రాసి ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే రాసి/ ముద్రించాలి. 7. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్డ్లెస్ ఫోన్లు, వైర్లెస్ సెట్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదు. 8. ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 09వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి 12వ తేదీ ఉదయం 10:00 వరకు పూర్తిగా మూసి ఉంచవలెను. 9. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా, వారి పై కేసులు నమోదు చేయ బడుతుంది. 10. ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి గుర్తింపు కార్డ్ (ఓటర్ కార్డు, ఆధార్ కార్డు ) మాత్రమే అనుమతించబడుతుంది. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకురావడానికి అనుమతి లేదు. 11. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదు. 12. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా వెంటనే తమ నివాసాలకు తిరిగి వెళ్లాలి. 13. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగిం పులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారి పై కేసులు నమోదు చేయబడుతుంది. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరడమైనది.

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల పక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల పక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో ఆబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ-పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్ను డౌన్లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్డ్స్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

## ఇందిరమ్మ చీరల్లో కమీషన్ల కక్కుర్తి

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీలో, మహిళా సంఘాల పేరుతో తీసుకున్న రూ.450 కోట్ల రుణంలో కమీషన్లకు కక్కుర్తి పడి అతి పెద్ద కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో నిర్వహించిన సర్పంచి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ హామీల అమలులో విఫలమయ్యారని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ పేరుతో ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన బిడ్డల హక్కులను కాలరాసే ప్రయత్నం చేసిందన్నారు. రైతు బంధు, భరోసా పథకం అమలు చేసి రైతులకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి సర్పంచి అభ్యర్థి ప్లలెల పావనిని అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బియ్యాల నళినీదేవి, మాజీ సర్పంచి ఫీర్నాకి రజిత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అనిల్, సోమేశ్వర్ రావు, ధీరజ్ రావు, పలువురు పాల్గొన్నారు.

## బీరంగూడలో దారుణం

-మొదటిపేజీ తరువాయి: అయినప్పటికీ శ్రావణ్ సాయి, శ్రీజ తమ ప్రేమను కొనసాగించారు. ఈ విషయం శ్రీజ తల్లిదండ్రులకు తెలిసింది. సాయిపై పగ పెంచుకున్న శ్రీజ కుటుంబం ఇద్దరికీ మ్యారేజీ చేస్తామని, మాట్లాడుకుందామని అతనిని ఇంటికి పిలిపించారు. ఇంటికి పిలిచి ఒక్కసారిగా సాయిపై దాడి చేశారు. విచక్షణా రహితంగా అతనిని కొట్టడంతో శ్రావణ్ సాయికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఇంట్లోకి లాక్కెళ్లి మరీ దాడి చేశారు. దెబ్బలకు తాళలేక విలవిలలాడిపోయిన శ్రావణ్ సాయి ప్రాణాలు కోల్పోయాడు. జ్యోతి శ్రావణ్ సాయి మైసమ్మ గూడలోబి సెయింట్ పీటర్ కాలేజీలో బీటెక్ సీఎస్ఈ సెకండియర్ చదువుతున్నాడు. కుత్బుల్లాపూర్లో రూం తీసుకుని జ్యోతి శ్రావణ్ సాయి ఉంటున్నాడు. అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అమీన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరిద్దరూ పదో తరగతి వరకూ కలిసి చదువుకోవడంతో సాన్నిహిత్యం ఏర్పడి.. ప్రేమకు దారితీసినట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలిసి ఇరువురినీ పలుమార్లు హెచ్చరించారు శ్రీజ తల్లిదండ్రులు. అయినా వినిపించుకోకపోవడంతో ఆగ్రహించిన యువతి తల్లిదండ్రులు.. హతమార్చారు. ఈ ఘటనపై అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు నేటికి వాయిదా

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సుప్రీంకోర్టులో గురువారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా, కేసు దర్యాప్తునకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి ఒక ముఖ్య విషయాన్ని తెలియజేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు దర్యాప్తు సంస్థతో ఏమాత్రం సహకరించడం లేదని, దర్యాప్తు సంస్థతో ఆయన ఆటలాడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, కీలకమైన రుజువులను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రభాకర్ రావు తన ఐక్లౌడ్లోని డేటాను డిలీట్ చేశారని కూడా న్యాయస్థానానికి వెల్లడించారు. అయితే, ప్రభాకర్ రావు తరఫు సీనియర్ న్యాయవాది ఆ రోజు అందుబాటులో లేకపోవడంతో, ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ఈ కీలక కేసులో విచారణ రేపు కూడా కొనసాగనుంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా సజావుగా జరగాలి చెక్ లిస్ట్ చూసుకోవాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, డిసెంబర్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా లోని రాజంపేట్, దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. మొదటి విడత డిసెంబర్ 11 (రేపు జరిగే ) ఎన్నికల సందర్భంగా మొత్తం గ్రామ పంచాయతీలు: 167 ఎన్నికలు జరుగుతున్న : 157 పూర్తి సంస్థ ఏకగ్రీవంగా ఎన్నికైన: 10 మొత్తం పోలింగ్ స్టేషన్లు: 1533 ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లు: 1457 పూర్తి సంస్థ ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు: 76 పురుష ఓటర్లు: 1,18,342 మహిళా ఓటర్లు: 1,30,322 ఇతరులు: 4 మొత్తం ఓటర్లు: 2,48,668 సిబ్బంది నియామకం (Phase-I): పోలింగ్ అధికారులు : 1848 ఇతర పోలింగ్ అధికారులు: 2501 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారి అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని



తెలి పారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని,విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలలో , తదితర ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, అడ్డంకిలేకుండా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# కారు పార్టీని వదలి హస్తం పార్టీలోకి భారీ చేరికలు

**- ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన 35కుటుంబ సభ్యులు**

**- కాంగ్రెస్ పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన. ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**- ప్రజలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా కృషి చేస్తా బొమ్మకంటి కల్పన**

**- రింగు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరు బొమ్మకంటి కల్పన**

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 10:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆకర్షతులై ప్రజాపాలన కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సర్పంచ్ అభ్యర్థి బొమ్మకంటి కల్పన కిరణ్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో 35 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.అందులో పందిరి జానయ్య, కవిరాజ్, పందిరి వెంకటయ్య, నాగేష్, నారాయణ, లింగస్వామి, దాసు, నాగరాజు, అంజయ్య, లింగస్వామి, రవి, మహేష్, వెంకటయ్య,



నాగరాజు, నాగయ్య, క్రాంతి, శ్రీకాంత్, ప్రశాంత్, రమేష్, వెంకన్న, బోర్రయ, బొమ్మకంటి నరసయ్య, శ్రీను, గాదే మధుసూదన్ రెడ్డి, గురువయ్య, గణేశు, సతీష్, లక్ష్మయ్య, రాజు, గ్రామంలో 80మంది కి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోపే ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని అందుకే ప్రతి పేదవాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, ప్రి బస్సు, అందించింది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500



రూపాయలు గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, ఇలా అనేక సంక్షేమాలు తీసుకొచ్చింది అని అన్నారు.గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట కుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. కావున ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొమ్మకంటి కల్పనను భారీ మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారుతి మిన్నారెడ్డి, కాతోజు సతీష్ చారి, సురేందర్, రెడ్డిపాక వంశీ, వడ్డే శ్రీనివాస్ రెడ్డి, పాక వెంకటయ్య, పెరుమల మోహన్, పెరమళ్ళ రాంబాబు, సైదులు, సతీష్, వెంకన్న, కొమ్ము ప్రవీను జానయ్య, నాగచారి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలలో 100% ఓటింగ్ జరిగేలా చూడాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,డిసెంబర్ 10, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఓటరు గుర్తింపు కార్డు (ఓటరు ఐడి) ఒక్కటే ప్రధానం కాదని ఎన్నికల సంఘం సూచించిన వివిధ రకాల 18 కార్డులను చూపించి కూడా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించవచ్చు కోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. గ్రామ పంచాయితి ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

18 రకాల గుర్తింపు కార్డుల వివరాలు:

ఆధార్ కార్డు

- భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఇచ్చిన ఆధార్.

పీహెచ్ఈచ్ పిహెచ్సి ఫోటో

- ఫోటో ఐడెంటిటీగా ఉపయోగించవచ్చు.

డ్రైవింగ్ లైసెన్స్

రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు

- వీటిలో ఉద్యోగులకు జారీ చేసిన ఐడెంటిటీ కార్డులు.

5. బ్యాంకులు/కోఆపరేటివ్ సంస్థలు

- ఉద్యోగులకు ఇచ్చే ఫోటో సహిత ఐడెంటిటీ కార్డులు.



ఆరోగ్య పథకం (హెల్త్ కార్డు)

- ప్రభుత్వ ఆరోగ్య పథకాల కింద జారీ చేసిన కార్డులు.

జాతీయ జనాభా నమోదు

- భారత రెజిస్ట్రార్ జనరల్ చేసిన ఎన్పీఆర్ క్రింద ఇచ్చే ఐడెంటిటీ పత్రాలు

కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసినటువంటి ఫోటోతో కూడిన ఆరోగ్య బీమా పథకం కార్డు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) మాజీ సైనికోద్యోగుల పింఛను పుస్తకం/పింఛను చెల్లింపు ఉత్తర్వు, మాజీ సైనికోద్యోగుల వితంతు/వారిపై ఆధారపడినటువంటి వారి చెందిన ధృవపత్రాలు, వృద్ధుల పింఛను ఉత్తరువు, ఫోటోతో కూడిన వితంతు పింఛను ఉత్తరువులు వంటి ఫోటోతో కూడిన పింఛను పత్రాలు, (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీ లకు శాసన సభశాసన మండలి సచివాలయం జారీ చేసినటువంటి ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు. ఫోటోతో కూడిన రేషను కార్డు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) ప్రాధికారమివ్వబడినటువంటి అధికారిచే జారీచేసినటువంటి ఫోటోతో కూడిన ఎస్.సి.ఎస్.టి/బి.సి ధృవపత్రం. (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) ఫోటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్సు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) ఫోటోతో కూడిన వికలాంగ ధృవపత్రం (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) పార్లమెంటు సభ్యులకు లోక్సభ/రాజ్యసభ సచివాలయం జారీచేసిన ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు. ఫోటోతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) వీటితో పాటు ఆన్లైన్ లో కూడా tsec.gov.in అనే వెబ్ సైట్ నుండి కూడా ఓటరు స్లిప్ ని డౌన్లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు

## మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించగలరని వాంకడోతు లక్ష్మి నాగేశ్వరరావు నాయక్

కోదాడ : డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

బీక్యా తండా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వాంకుడోతు లక్ష్మి నాగేశ్వరావు నాయక్ గ్రామంలో ప్రతి ఇంటి గడపగడప ప్రచారంలో మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు అంబేద్కర్ నాయక్, వాంకుడోతు సైదులు, బానోతు బాలాజీ, వాంకడోతు సైదులు, బానోతు నాన్ రాజ్, బానోతు గోబ్రియా, బానోతు నడిపి బాబు, వాంకుడోతు హుస్సేన్, వాంకుడోతు శరత్, భూక్య బాబు, ఇస్లావత్



రాములు, బోడ సైదులు,వాంకుడోతు సైదమ్మ, లీలావతి, విజయ, భూక్య సాలి, బానోతు రంగమ్మ, యువకులు వాంకుడోతు మస్తాన్ , దేవేందర్, బానోతు చక్రవర్తి, బానోతు పవన్, బానోతు సిద్దు, బానోతు పవన్, బానోతు



అశోక్, బానోతు సంతోష్, బానోతు కృష్ణ, బోడ సాయికుమార్, బోడ నజీమ్ బాబు, బోడ బాజీ బాబు, మరియు తదితరులు పార్టీ కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## జిపిఓల సంఘం అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవం



ఆత్మకూర్ డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల గ్రామ పాలన అధికారుల సంఘం అధ్యక్షునిగా పాలబిందెల రాజు ఎన్నికైనట్లు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు జనుప మోహన్ తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు ఆత్మకూరు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు . ఉపాధ్యక్షులుగా అడ్డ మధు, కార్యదర్శిగా సంపూర్ణ చారి కోశాధికారిగా మౌనిక సభ్యులుగా రజిత సారయ్య సతీష్ లో ఉన్నట్లు అనే తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ అధ్యక్షునికి సన్మానించి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేత

**-అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ సంతోష్ కుమార్‌ను కలిసిన ఏఐటియుసి నాయకులు**



రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక:

స్థానికంగా పేరొందిన అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ సంతోష్ కుమార్‌ను ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందర్భంగా పవిత్ర ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి దయవల్ల అందరికీ ఆరోగ్యం, శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. మా అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్‌లో పిల్లల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచేందుకు కట్టుబడి ఉన్నాం. ముఖ్యంగా కార్మిక కుటుంబాలకు అవసరమైన చికిత్సల్లో ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు.అనంతరం ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ "అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్ ద్వారా ఇప్పటివరకు వేలాది కుటుంబాలు లబ్ధి పొందాయి. ఈ సేవా కార్యక్రమానికి అండగా నిలిచిన హాస్పిటల్ యజమాన్యానికి, ముఖ్యంగా డాక్టర్ సంతోష్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ఈ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని, డాక్టర్ సంతోష్ కుమార్‌కు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి సకాలంలో ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేసిన రాజు



కామారెడ్డి, డిసెంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఫకీర్ షేక్ బీ (79) వృద్ధారాలికి ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామానికి చెందిన రాజు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండె సంబంధిత వ్యాధులు,కొలెస్ట్రాల్, క్యాన్సర్ వంటి వ్యాధులు రావడం జరగదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం వెల్లడి కావడం జరిగిందని అన్నారు. అపోహలు విడనాడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.11వ సారి రక్తదానం చేసిన రాజు కు అభినందనలు తెలిపారు.

## నాన్యత,ధర,సేవ కిసాన్ బట్టల దుకాణం ప్రత్యేకత

-కిసాన్ బట్టల స్టోర్ యజమాని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

-ముఖ్య అతిథులుగ ఎంపీ రఘునందన్ ఎమ్మెల్యే రోహిత్ ఎమ్మెల్సి అంజిరెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 10

మెదక్ పట్టణంలో 12వా బ్రాంచ్ గా కిసాన్ క్లాత్ స్టోర్ ప్రముఖ హీరోయిన్ అనసూయ ప్రారంబించారు.కిసాన్ బట్టల స్టోర్ యజమాని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథులుగ ఎంపీ రఘునందన్ ఎమ్మెల్యే రోహిత్ ఎమ్మెల్సి అంజిరెడ్డి పాల్గొన్నారు.కిసాన్ బట్టల స్టోర్ యజమాని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మట్లాడుతు నాన్యత,ధర,సేవ కిసాన్ బట్టల దుకాణం ప్రత్యేకత అనితెలుపారు తమ 12వ బ్రాంచ్ గా మెదక్ పట్టణంలో ప్రారంబించినా ఈ షాప్ కి మెడక్ పట్టన మరియు పరిసర ప్రాంతాల ప్రజల ఆశీర్వాదం ఉండాలని వారు కోరుతున్నారు.

## రైల్వే మంత్రిని కలిసిన కామారెడ్డి ఎమ్మెల్యే

కామారెడ్డి, డిసెంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోప్రియాటాకీస్ రోడ్డు నుంచి ఇందిరా చౌక్ వరకు రైల్వేస్టేషన్ మీదుగా పాదచారులు నడుచుకుంటూ వెళ్లడానికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ను కలిసి కోరామని కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి తెలిపారు.కేంద్ర మంత్రి కూడా బ్రిడ్జిల నిర్మాణానికి నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలో రైల్వే అధికారులు స్థల పరిశీలన చేయాలని కేంద్ర మంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

## మందు తాగించలేం ఓట్లు కొనలేం

కామారెడ్డి ,డిసెంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల కేంద్రంలోని ఒక సర్పంచ్ అభ్యర్థి తన ఇంటి ముందు మందు తాగి తీయలేం ఓట్లు కొనలేం నిజాయితీగా ఓట్లు వేయండి అంటూ ఒక బోర్డు ఏర్పాటు చేశా రూ. నిన్న మొన్నటి వరకు ఆ అభ్యర్థిని గ్రామంలో విస్తృతంగా ప్రచారం ఇంటింటికి తిరుగుతూ నిర్వహించారు కానీ ఈరోజు ఇంటి ముందు తాను మందు తాగి తీయలేను ఓట్లు కొనలేను డబ్బులు పంచలేను అనవసరంగా విసిగించకండి అంటూ నిజాయితీగా ఓటు వేయాలని కోరుతూ బోర్డు ఏర్పాటు చేయడం మండల ప్రజలను ఆశ్చర్యానానికి గురిచేసింది ఈ విషయం తెలిసి గ్రామాలలో చర్చ కొనసాగుతోంది.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిషేధాజ్ఞలు..




శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 10,(తెలంగాణ పత్రిక)

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్లోని శంషాబాద్ జోన్లో నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు శంషాబాద్ జోన్ డీసీపీ బి. రాజేష్ తెలిపారు. డిసెంబర్ 11న (ఫేజ్- 1), డిసెంబర్ 14న (ఫేజ్- 2) ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్ఎస్ ) సెక్షన్ 163 ప్రకారం ఐదుగురికి మించి గుమికూడవద్దని ఆదేశాలు జారీ చేశారు. శంషాబాద్, కొత్తూరు, నందిగామ, షాద్నగర్, కందుకూరు, చౌదరిగూడెం, కేశంపేట, కడ్తాల్, ఆమనగల్, తలకొండపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలింగ్ ప్రాంతాల్లో ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఫేజ్-1కు సంబంధించి డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 12 సాయంత్రం 6 గంటల వరకు, ఫేజ్- 2కు సంబంధించి డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 15 సాయంత్రం 6 గంటల వరకు ఈ నిషేధాజ్ఞలు కొనసాగుతాయని తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు కొనసాగుతున్న సమయంలో ప్రజా సమావేశాలు, గుమికూడడాలు పూర్తిగా నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు..

## పంతులుతండా గ్రామ ప్రజలకు, లావుడ్య చిన్నా అను ?నేను, మీ సేవలో నిలబడటానికి సర్పంచిగా పోటీ చేస్తున్నాను

అక్కన్నపేట .10. తెలంగాణ పత్రిక




మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి, పారదర్శకమైన, నిజాయితీతో కూడిన పాలన అందించడానికి నేను ఈ కింది హామీలతో మీ ముందుకు వస్తున్నాను.

నా ప్రధాన ఐదు హామీలు:

**శుభ్రమైన గ్రామం, ఆరోగ్యకరమైన పల్లె:**

ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త తొలగింపు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం.

పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, దోమలు, ఈగలు లేని ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడం.

ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీరు:

ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా సురక్షితమైన, శుభ్రమైన త్రాగునీటిని సరఫరా చేసే వ్యవస్థను బలోపేతం చేయడం.

వేసవిలో కూడా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం.

పక్కా రోడ్లు, మెరుగైన రవాణా:

గ్రామంలోని ప్రధాన రోడ్లతో పాటు, అంతర్గత మట్టి రోడ్లను కూడా పక్కా సిమెంట్ రోడ్లుగా మార్చడానికి కృషి చేయడం.

రోడ్ల మరమ్మత్తులను తక్షణమే చేపట్టడం.

విద్య మరియు యువత సాధికారత:

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయించి, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం.

యువత కోసం నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాల కోసం సహాయం అందించడం.

పారదర్శక పాలన (డబ్బు దుర్వినియోగం ఉండదు):

ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటం.

గ్రామానికి వచ్చిన ప్రతి పైసా లెక్కను గ్రామసభలో ప్రజల ముందు ఉంచడం, ఎటువంటి అవినీతికి తావు ఇవ్వకపోవడం.

నన్ను గెలిపిస్తే, నేను కేవలం పాలకుడిగా కాకుండా, మీలో ఒకడిగా, మీ సేవకుడిగా ఉంటానని మనస్పూర్తిగా హామీ ఇస్తున్నాను.

మీ ఆశీస్సులు ఒక్కసారి నా పైన నమ్మకం పెట్టి రాబోయే ఎలక్షన్లలో సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను కాబట్టి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాను..

# శివరాం రెడ్డి పల్లి లో దారుణ హత్య

-ఎన్నికల వేళ గ్రామంలో ఉద్రిక్తత

కామారెడ్డి, డిసెంబర్ 10, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మొదటి విడత ఎన్నికలకు కొన్ని గంటల సమయం మాత్రమే ఉండగా ఓ వ్యక్తి దారుణ హత్య కలకలం రేపింది. భూ తగాదాల నేపథ్యంలో జరిగిన ఈ హత్య కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం శివారు రాంరెడ్డి పల్లి శివారులో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. బీబీపేట్ మండల కేంద్రంలోని శివారు రాంరెడ్డిపల్లికి చెందిన కోక్కోల సత్యం (50) లచ్చయ్యలు గ్రామంలో పక్కపక్కనే నివాసం ఉంటారు. అలాగే వారి వ్యవసాయ భూమి కూడా పక్కపక్కనే ఉంది. గత కొంతకాలంగా సత్యం, లచ్చయ్యల మధ్య భూ వివాదం కొనసాగుతోంది. ఈ విషయంలో లచ్చయ్య, సత్యం తరచూ గొడవపడేవారు. మంగళవారం రాత్రి లచ్చయ్య కొకోల్ల సత్యంను కర్రతో కొట్టి దారుణంగా హత్య చేశాడు. అనంతరం లచ్చయ్య స్థానిక బిబిపేట పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు తెలిసింది విషయం తెలుసుకున్న పోలీసులు రామారెడ్డి పల్లికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు తెల్లవారితే ఎన్నికలు జరుగుతుండగా దారుణ హత్య మండలంలో జరగడంతో కలకలం రేపింది ఒకవైపు పోలీసులు ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్న సమయంలో ఈ సంఘటన జరగడంతో అధికారులు ఉలిక్కి పడ్డయింది.

# పండగ సాయన్న వర్ధంతి సందర్భంగా నివాళి

కామారెడ్డి, డిసెంబర్ 10, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పండగ సాయన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డిజిల్లా అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ బహుజన వీరుడు,తెలంగాణ బందూక్ బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా జీవితకాలం పోరాటం చేసిన యోధుడు సాయన్న అని అన్నారు. పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. పండుగ సాయన్న 1860 నుండి 1900 వరకు జీవించి. 35-38 ఏళ్ల వయసులో చంపబడినాడు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా,తెలంగాణ రాబిన్హుడ్ గా సుపరిచితుడు.ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల,అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని,ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి రాబిన్హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు.పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి,తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు.కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణంపటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు.పండుగ సాయన్న కథను నేటికీ దర్శనం మొగులయ్య వంటి బిక్షుక గాయకులు 12 మెట్ల కిన్నెరపై వీరోచితంగా గానం చేస్తారు. బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పండగ సాయన్న వీరత్వాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించడమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.పండగ సాయన్న ధీరత్వానికి నివాళిగా ఆయన జయంత్యు,వర్ధంతి ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి,ట్యాoక్ బండ్ పై విగ్రహం పెట్టాలని డిమాండ్ చేశారు.ఆయన చరిత్రని భవిష్యత్తు తరాలు తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉందని,రాబోవు రోజుల్లో ఆయన పోరాట ప్రతిమను దేశం మొత్తం తెలుసుకునేల బీసీ సమాజం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్,జిల్లా కార్యదర్శి ప్రశాంత్,శివ,రాహుల్,రాకేష్,నిఖిల్,శ్రీధర్,సాత్విక్, నిశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ పోటీలో ఉన్న సర్పంచ్ వార్డు సభ్యులకు ఎన్నికల నియమావళి అభ్యర్థుల ఖర్చులపై సమావేశం

-ఎంపీడీవో విగ్నేశ్వర్

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,10 (తెలంగాణ పత్రిక):



ఫైనల్ పోటీలో ఉన్న సర్పంచ్ వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి అభ్యర్థుల ఖర్చుల పై బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో విగ్నేశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రకటనలు, అడ్వర్టైజ్మెంట్, సోషల్ మీడియా పోస్టులు, పాంప్లెట్లు, ఫ్లెక్సీలు, బ్యానర్ల కోసం ఎం సి ఎం సి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బరిలో ఉన్న అభ్యర్థులు పర్మిషన్ల కోసం ఎం సి ఎం సి కమిటీ సిద్ధంగా ఉందని సూచించారు. ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటిస్తూ ఓటర్లను మద్యం డబ్బు ప్రలోభాలకు లొంగదీసుకోకుండా నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. అక్రమంగా మద్యం డబ్బు తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇరు వర్గాల మధ్య చిచ్చుపెట్టే మోసపూరిత మాటలు చేసుకోవద్దని అన్నారు. 50 వేల కంటే ఎక్కువ నగదులు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసిల్దార్ జ్ఞాన జ్యోతి అన్నారు. ఈ నెల 17న జరిగే ఎన్నికలను అందరి సమక్షంలో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుందాం అన్నారు. ఒకరిపై ఒకరు నిందలు వేసుకోకుండా మనోభావాలను దెబ్బతీసే ప్రకటనలు చేసుకొని కేసుల్లో బుక్కు కాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైనల్ ఎన్నికల్లో నిలబడిన సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ మెంబర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా దొప్పలపూడి వినోద్ చౌదరి జన్మదిన వేడుకలు..

-శుభాకాంక్షలు తెలిపిన పి ఎ సి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్, డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లు

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 10,(తెలంగాణ పత్రిక)



బుధవారం రోజున మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లు వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినోద్ చౌదరిని శాలువలతో సత్కరించి ఆయనచే కేక్ కట్ చేయించి పుష్ప గుచ్చంలను అందించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, మధు సుధన్ రెడ్డి, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ లు దొప్పలపూడి వినోద్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. అనంతరం మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ లో నాగ సాయిబాబా ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ చౌదరి మాట్లాడుతూ.. నా పుట్టిన రోజు సందర్భంగా నన్ను ఆశీర్వదించిన పెద్దలు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ శ్రీకాంత్ లకి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లకి ఫౌండేషన్ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు..

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి..

( తెలంగాణ పత్రిక )రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి

బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ లోని ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల



విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ గోదాము సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి యంత్రాలను పరిశీలించడం జరిగింది. అనంతరం వారి సమక్షంలో సీల్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీలు భారతీయ జనతా పార్టీ నుండి ఎన్.రవి కుమార్, కె. సతీష్ కుమార్, ఏ,ఐ,ఎం,ఐ, ఎం, పార్టీ నుండి సయ్యద్ సిరాజ్, సీ పీ ఐ నుండి ఎన్. నర్సింహా రెడ్డి, ఐ,ఎన్,సీ, నుండి కె.బాల్‌రాజ్,అర్షద్,అబ్దుల్ బారీ, టీడీపీ, నుండి ఎన్.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది..

# మానవ హక్కులు విశ్వజనీనం

-(నేడు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం)

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 10 డిసెంబర్( తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ : ఇంటర్నేషనల్ హ్యూమన్ రేట్స్ అసోసియేట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డాక్టర్ మారెళ్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తగూడెం హ్యూమన్ రైట్స్ ఆఫీసులో ఏర్పాటు చేయడం జరిగింది భద్రాద్రి ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు, %శ్రీ% సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కలిసిన సన్మానించుకోవడం జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హ్యూమన్ రైట్స్ టీం మారెల్లి విజయకుమార్ జిల్లా అధ్యక్షులు చిలుముల గోపి కిరణ్ సంధిబోయిన నాని సంపత్ పట్నం సామంత్ తదితరులు పాల్గొన్నారు అనంతరం హ్యూమన్ రైట్స్ సభలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ మారెల్లి విజయకుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబరు 10న విశ్వమానవ హక్కుల ప్రకటన చేసినన్దువల్ల డిసెంబర్ 10వ తేదీని అంతర్జాతీయ మానవహక్కుల దినంగా జరుపుకొంటున్నాం. మానవ హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులను తక్షణ పరిష్కారంకోసం కోర్టులతోపాటు మానవ హక్కుల కమిషన్లు ఏర్పాటైనాయి. ఐక్యరాజ్య సమితి ఆమోదించిన 'విశ్వ మానవ హక్కుల తీర్మానం' భారత రాజ్యాంగ రచయితల్లో స్ఫూర్తి నింపింది. వివక్షత లేని మానవ సమాజ నిర్మాణమే అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ లక్ష్యం. మానవ హక్కులు అంటే ఎలాంటి వివక్ష, అసమానత, వ్యత్యాసం లేకుండా, సమానత్వంతో ప్రతి వ్యక్తికీ శాశ్వతంగా ఉన్నతమైన గౌరవాన్ని కల్పించడం. 1789 లో రుపొందించిన "ద డిక్లరేషన్ ఆఫ్ ద రైట్స్ ఆఫ్ మ్యాన్ అండ్ ద సిటిజన్" ప్రేరణతో 1948 లో మరోసారి రూపొందించారు. కెనడాకి చెందిన జాన్ పీటర్స్ హంఫ్రీ ఈ బిల్లును స్వదస్తూరితో రాశారు. ఫ్రాన్స్ కి చెందిన రెనే క్యాస్సినే తుది మెరుగులు దిద్దారు. పారిస్ లో 1948 డిసెంబర్ 10 న జరిగిన ఐక్యరాజ్య సమితి మూడో జనరల్ అసెంబ్లీ సమావేశంలో మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన ఆమోదం ??. 1947 48 లో మానవ హక్కుల పై ఐక్యరాజ్యసమితి కమిషన్ సమావేశానికి భారత్ తరపున మహిళా ప్రతినిధి హంస మెహతా హాజరయ్యారు. భారత్ లోనూ, విదేశాల్లోనూ మహిళల హక్కుల కోసం ఆమె పోరాడారు. మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన రూపకల్పనలోనూ ఆమె పాలుపంచుకున్నారు. రెండు ప్రపంచ యుద్ధాలతో అపార నష్టం జరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి ప్రజలను బానిసలుగా ఎగుమతి చేయడం, మహిళలపై అరాచకాలు, పిల్లలను బానిసలుగా, బాల కార్మికులుగా ఉ పయోగించడం, నిర్దిష్ట జాతి లేదా మతానికి చెందిన వారిని చిన్నచూపు చూడడం, వర్ణ విచక్షణ వంటి విషయాలు ప్రపంచ దేశాలను కలవర పరచాయి. 1944లో వాషింగ్టన్ లోని జార్జిటౌన్లో అగ్రదేశాల ప్రతినిధులు సమావేశమై ఇలాంటి చర్యలు అరికట్టకపోతే ప్రపంచ వినాశనం తప్పదని హెచ్చరించిన ఫలితంగా ఐక్యరాజ్య సమితి ఉద్భవించింది. పెద్ద, చిన్న దేశాలన్న తారతమ్యం లేకుండా అందరికీ సమాన హక్కులు ఉండాలని మానవ హక్కుల కమిషన్ హాజరైనఏర్పాటైంది. 1946 ఏప్రిల్ లో ఎలోనార్ రూజ్వెల్ట్ అధ్యక్షతన తొమ్మిది మంది సభ్యులతో తాత్కాలిక బృందం ఏర్పాటై మానవ హక్కుల అంతర్జాతీయ బిల్లు సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని సూచించింది. 1947 జనవరిలో 18 మంది సభ్యులు గల నూతన మానవ హక్కుల కమిషన్ మొదటిసారిగా సమావేశమై ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక క్లిష్టమైన సమస్యలను పరిశీలించింది. మానవ హక్కుల అభివృద్ధికి తోడ్పడే అంతర్జాతీయ బిల్లు కోసం ముసాయిదా రూపకల్పనను ప్రారంభించింది. భారత రాజ్యాంగంలో సమగ్రంగా సమసమాజ స్థాపన లక్ష్యంగా మానవ హక్కుల ప్రస్తావన జరిగింది. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన మానవ హక్కుల ప్రకటనను యధాతథంగా అంగీకరిస్తూ భారత ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో మానవ హక్కుల ఒప్పందాలపై సంతకం చేసింది. చరిత్ర పరిశీలిస్తే సామాన్య జనుల ప్రాథమిక హక్కులు నిరంతరం అణచివేతకు గురవురునే ఉన్నాయి జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ లేదా ఇతర కారణాలతో ఏవిధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు, చిత్రహింసలు, క్రూరత్వం నుండి రక్షణ పొందే హక్కు స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాల్లో పర్యటించే హక్కుబీ సురక్షిత ప్రాంతంలో ఒంటరిగా జీవించే హక్కు వెట్టిచాకిరీ, బానిసత్వం దురాచాలు, ఇతర ఇబ్బందుల నుండి రక్షణ పొందే హక్కులను మానవ హక్కులుగా పేర్కొన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మానవ హక్కులు, పౌరహక్కులు, ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ హక్కులు అందరికి సమానంగా వర్తించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి తెలియజేశారు.

## తప్పుడు ఆరోపణలు చేసిన వారు సమాధానం చెప్పాలని షోకాజ్ నోటీసులు

-కోటి రూపాయల,పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక

డిసెంబర్ 10,(తెలంగాణ పత్రిక)

వాస్తవం శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ లోని బస్ బాడీ వద్ద గల కాళీ మాత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు అవకతవకలకు పాల్పడుతున్నాడని తప్పుడు ప్రచారం చేస్తున్న టి. సంతోష్ రెడ్డి, మాజీ పూజారి బి. సందీప్, జి. శ్రావణ్ కుమార్, గోపాల్, సాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు శ్రీ కనకదుర్గమ్మ కాళీ మాత టెంపుల్ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము 2000 సంవత్సరం నుండి ఆర్. కృష్ణ గౌడ్ కమిటీ అధ్యక్షుడు గా ఉన్నారని, మేము ఆలయానికి సంబంధించిన అన్ని లావాదేవీలు చట్టబద్ధంగానే



చేశామని తెలిపారు. పాత కమిటీ లో ఉన్న సభ్యులు భక్తులు ఇచ్చిన విరాళాలను పక్కదారి పట్టించిందనీ, ఓ భక్తుడు అందజేసిన వెండి కోరటం సందీప్ అనే పూజారి ఇంట్లో పెట్టుకున్నాడని అతనే ఒప్పుకున్నట్లు తెలిపారు. శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి 14 లక్షలకు సంబంధించి లెక్కలు చూపాలని, కమిటీలో లేనీ సాయి అనే వ్యక్తి నీ ఆలయ0 లోకి ఎలా రానిచ్చారనీ ప్రశ్నించారు. వాళ్ళు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పకపోతే కోటి రూపాయల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే వారి పై సైబరాబాద్ సీపీ, డీసీపీ, ఎసిపి, సి ఐ లకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. వాళ్ళ ప్రవర్తన నచ్చక కమిటీని నుండి తొలిగించగా ఆలయ పూజారి సందీప్ తన జీవనాధారం పోయిందనీ, తనని పూజారిగా పెట్టుకోవాలని కోర్టుకు వెళ్లాడని పై కోర్టు కొట్టేస్తే జిల్లా కోర్టు కు వెళ్లడం జరిగిందనీ తెలిపారు. ఆలయానికి సంబంధించిన నగలు, డబ్బులు బ్యాంక్ అకౌంట్ తీసి అందులో భద్రపరిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్. కృష్ణ గౌడ్, జనరల్ సెక్రటరీ ఏకాంత్ గౌడ్, జాయింట్ సెక్రటరీ పాపి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టి.రామచందర్, పూజారి మనోజ్ కుమార్ పాఠక్, కమిటీ సభ్యులు రేఖా, రాజు తదితరులు పాల్గొన్నారు..

# ఓటు చోరీ పై తెలంగాణలో జ్వాలలు

డిసెంబర్ 10,(తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల నుంచి కాంగ్రెస్ పక్షాన 27,000 సంతకాలతో గాంధీభవన్లో సంచలన ప్రతిపాదన! తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న ఓటు చోరీ మీద భారీ అవగాహన, నిరసన ఉద్యమం భాగంగా రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ తరపున మొత్తం 27,000 సంతకాల సేకరణ చేపట్టిల ఈరోజు గాంధీభవన్లో అద్భుతమైన సంఖ్యలో పత్రాలను అధికారికంగా సమర్పించారుల ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన వారు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ దేశవ్యాప్తంగా ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్న ఈ ఓటు చోరీ వ్యవహారంపై అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఈ నెల 14వ తేదీన ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో భారీ ర్యాలీ నిర్వహించి సేకరించిన సంతకాల పత్రాలను రాష్ట్రపతి గారికి అధికారికంగా అందజేయనున్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రతి ఎన్నికలో ఓట్లను దోచుకోవడం ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేయడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడం అనే ఆరోపణల నేపథ్యంలో, దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల సంతకాలతో ఈ నిరసనను భారీ స్థాయిలో నిర్వహించడం జరుగుతోంది. ఈ ఉద్యమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు నాయకులు, ప్రజలు భారీగా ముందుకు వచ్చి అద్భుతమైన 27 వేల సంతకాల సేకరణతో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు.




గాంధీభవన్లో ఈ పత్రాలను సమర్పించిన సందర్భంలో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత. బిజెపి ప్రభుత్వం ఓటుకు దొంగిలించడం అనే తీవ్రమైన నేరాన్ని దేశ ప్రజలు ఇక సహించరు. రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ ఈ పోరాటంలో ముందుంటుంది అని పేర్కొన్నారు.

## దోమకొండలోడబ్బుల పంపకంపై ఇరువర్గాల రగడ

కామారెడ్డి ,డిసెంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో లోని సర్పంచ్ అభ్యర్థి ఒకరు డబ్బులు పంచుతున్నారన్న అభియోగంతో మరో అభ్యర్థి అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేయ గా అనుమానం ఉన్న వ్యక్తులను పోలీస్ స్టేషన్కు తరలించారు దానితో సుభాష్ ఏరియాలో ఏర్పడ్డ ఉద్రిక్తత కు తెరపడింది డబ్బుల పంపిణీ వ్యవహారం వాట్సాప్ గ్రూప్ లలో రావడంతో గ్రామంలోని ప్రజలు ఆ వీడియోలను ఆసక్తిగా తిలకించారు.

## దూర ప్రాంతాలకు ఎన్నికల సామాగ్రి ముందుగా పంపించాలి

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 11

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు ముందుగా ఎన్నికల సామాగ్రి పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని సెయింట్ జోసఫ్ (సి బి ఎస్ ఇ) పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల డీఆర్ సీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ, స్వీకరణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని పంపిణీ చేసే సమయంలో స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ పేపర్ల ప్రాధాన్యతను తెలియజేయాలని, అలాగే ప్రతి పోలింగ్ టీం వారికి సంబంధించిన జోనల్ అధికారి, రూట్ అధికారుల ఫోన్ నెంబర్లు కలిగి ఉండాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, పి ఓ డైరీ నిర్వహణ, టెండర్, ఛాలెంజ్ ఓట్ల విషయంలో తీసుకొనే జాగ్రత్తలు మరోసారి తెలియజేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఒకవేళ మెటీరియల్ సరిపోకపోతే తక్షణమే ఎం పి డి ఒ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ నేలపట్ల నరేష్ తదితరులు ఉన్నారు.

## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ పట్టించుకోని అధికారులు

-కలుషితమవుతున్న త్రాగు నీరు

చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 11

చండూర్ మున్సిపాలిటి పరిధిలో 9వ వార్డు ఇందిరా కాలనీ నందు గత రెండు వారాల నుండి మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి నీరు రోడ్డుపై వరదలా ప్రవహిస్తున్నా ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ ఏర్పడిన చోట నీరు నిల్వ ఉండడం వలన గుంటలా ఏర్పడి అందులో పందులు, కుక్కలు పొర్లడుతున్నాయి.అదేవిధంగా పైప్ లైన్ కు పడిన రంధ్రం గుండా కాలనీ కి సంబంధించిన డ్రైనేజ్ నీరు



పైపులోకి వెళుతుందని ఈ కలుషితమైన నీటిని తాగడం వల్ల 9 వార్డు ప్రజలే కాకుండా మిగతా వార్డు ప్రజలు సైతం అనారోగ్యాలకు గురవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బొక్క పడిన మిషన్ భగీరథ లైన్ పైపుకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పోలింగ్ కు ఏర్పాట్లు సిద్ధం

చండూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 11



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు ముందుగా ఎన్నికల సామాగ్రి పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచనల మేరకు బుధవారం నల్లగొండ జిల్లా చండూరు రెవిన్యూ డివిజన్ గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ, స్వీకరణకు చేసిన ఏర్పాట్లను ఆర్డీ.వో శ్రీదేవి పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని పంపిణీ చేసే సమయంలో స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ పేపర్ల ప్రాధాన్యతను తెలియజేశారు. అలాగే ప్రతి పోలింగ్ టీం వారికి సంబంధించిన జోనల్ అధికారి, రూట్ అధికారుల ఫోన్ నెంబర్లు కలిగి ఉండాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, పి ఓ డైరీ నిర్వహణ, టెండర్, ఛాలెంజ్ ఓట్ల విషయంలో తీసుకొనే జాగ్రత్తలు తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఒకవేళ మెటీరియల్ సరిపోకపోతే తక్షణమే ఎం.పి.డి.ఒ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆమె వెంట ఇంచార్జ్ తహసిల్దార్ నేలపట్ల నరేష్ ఎం.ఈ.ఓ ఊట్కూరు సుధాకర్ తదితరులు ఉన్నారు.